82. <u>అంధ తమసము</u> : గాడాంధకారము; చిమ్మచీకటి, అంధతమిస్రము.

83. <u>అంధతామిశ్రము</u> :

1. గాడాంధ కారము; కటిక చీకటి; చిమ్మచీకటి.

2. దేహే నష్టే అహమేవ నష్టః ఇతి రూపమజ్ఞానం. ( దేహము నశింపగా నేను నశింతును అనెడి అజ్ఞానము.

3. భయ విశేష విషయరో అభినివేశః. ( ఒక విధమైన భయమును కలిగించు అభినివేశము)

4. ఒక నరకము

5. ' అంధ తమసమయాః నరక విశేషా ః ( కారు చీకటితో నిండియున్న ఒక విధమైన నరకములు)

6. "క" పరకాంత నెవ్వడేనిం । బురుషుండుండగ మొఱగి పొందిన యమ కిం । కరులతని బట్టి వడిద । త్తఱమున బడవైతురంధతామిశ్రమునన్ ॥ "( శ్రీమదాంధ్ర మహాభాగవతము - 3-12-137)

7. "అంధతామిస్రా వ్యా సూర్యానామ తే లోకా స్తేభ్య ః ప్రతివిధీయంతే య ఆత్మ ఘాతినః ఇత్యేవం ఋషయోమన్యంతే"( ఆత్మ హత్య చేయువారలకు - అనగా తమ అత్మను దుర్మార్గావలంబనముచే మోక్షమార్గమునకు దూరము చేయువారలకు - అసూర్యములు - అనగా, సూర్యుడు లేని లోకములు, సూర్య రశ్మి లేని లోకములు - అంధతా మిస్రములు విధింపబడినవి అని ఋషులు చెప్పుదురు. సూర్య కాంతి లేనటువంటి లోకములు గనుకనే చీకటి లోకములు)

8. "అంగనాసంగమ ప్రక్చందనాది గ్రామ్య భోగేచ్ఛలుగల మహా మోహంబును, తత్ప్రతిఘాతజాతంబైన క్రోధంబు, నందు గలుగు నంధతా మిస్రంబును, దన్నాశంబు నందు " అహమేవ మృతోస్మి" యను తామిస్రంబును జిత్త విభ్రమంబును నను న విద్యాపంచక మిశ్రంబుగా సర్వభూతావలిం బుట్టించి" ---( శ్రీమదాంధ్ర మహాభాగవతము - 3 - 12 - 367) (శబ్దాది భోగ స్పృహ మహా మోహము, ఆ మోహ ప్రతిఘాతము వలన క్రోధము కలుగుట తామిశ్రము, వినాశాది శంకచే నిత్యము ఆభోగరక్షణయందు అభినివేశము కలిగి యుండుట అంధతామిస్రము. అంధతామిస్రము పంచక్లేశములలో నొకటి) - (చూడుము ' పంచక్లేశములు ' )

9. అవిద్యాదులు - అవిద్యాపంచకము - మంచివి కావని తెలిసినప్పటికీ అజ్ఞానివలె వాటిని విడువకపోవుట; అభినివేశము; పాశములలో నొకటి.

10. "అష్ట విధైశ్వర్యే దస విషయేషు, భోగత్వేనోపస్తితేషు, అర్ధ భుక్తేషు మృత్యునా హ్రియమాణస్య యః శోకా జాయతే, మహతాక్లేశేన యేతే ప్రాప్తా ః న చైతే మయోపభుక్తా ః ప్రత్యా సన్నశ్చాయం మరనకాల ః ఇతి నో అంధతా మిస్తం ' ( శ్రీ శంకరః )(పది విషయములకు సంబధించిన అష్టైశ్వరములు అనిభవించుటకు దగ్గరగా ఉన్నప్పటికీ " ఇవి చాలా కష్ట పడిన మీదట కలిగినవి, వీటిని - ఈ భోగములను - నేను అనిభవించ లేదు. మరణకాలము సమీపించినది . అయ్యో " అని. మరణకాలమునందు కలుగు శోకము అంధతామిస్రము.)

84. <u>అంధపరంపరన్యాయము</u> :

1. అంధ పరంపర అనగా ఒక గుడ్డి వాని వెనుక ఇంకొక గుడ్డివాడు, వాడి వెనుక మఱియొక గుడ్డివాడు - ఈ ప్రకారము ఒక గుడ్డివాని వెనుక ఇంకొక గుడ్డివాడు వెళ్ళుట.

2. ఒక గుడ్డివానిని పట్టుకొని మఱియొక గుడ్డివాడు మొదటి వాడు వెళ్ళిన మార్గముననే వెళ్ళినయెడల మొదటి వానికి కనబడక వాడు ఏ నూతిలోనో ఏ గోతిలోనో పడినయెడల, వాడిని పట్టుకొని వాడి వెనుక వెళ్ళు గుడ్డివారు కూడ వాడితో పాటు ఆ నూతిలోనో గోతులోనో పడుదురు. ఆ ప్రకారముగానే బ్రహ్మ జ్ఞానములేని అజ్ఞాని చెప్పినదే ప్రమాణము కలది అని నమ్మి వాడు చెప్పిన మార్గములోనే వెళ్ళిన వారికి వాడి అజ్ఞానమే అలవడును. మొదటి వాడు గుడ్డివాడు కానిచో వాడు సరియైన మార్గములో పోయి తన వెనకాతలవచ్చు వారినందఱిని, గుడ్డి

వారైనను, అజ్ఞానులైనను తాను పోయిన సరియైన మార్గముననే తీసుకొని పెళ్ళి తాను చేరిన గమ్యస్తానమును - బ్రహ్మపదమును - తన అడుగు జాడలలో వచ్చినవారిని పొందింపచేయును. అందుచేత బ్రహ్మజ్ఞాని అయిన ఆచార్యుని వద్ద ఉపనిషద్వాక్యముల అర్థము పినిన యెడల మోక్షము సిద్ధించును. బ్రహ్మజ్ఞానము లేనివాడు చెప్పిన బోధపినిన వారు అంధపరంపరన్యాయమున తప్పు దారి అయిన సంసారములోనే పడుచూ ఎప్పటికినీ గమ్యస్తానమైన పరమపదమును పొందలేరు.

3. ఈ పిషయము శ్రీమదాంధ్ర మహాభాగవతములో ఈ క్రింది పిధముగా చెప్పబడినది :- "ఉ" కానసిదాని నూతగొని కానని వాడు పిశిష్ట వస్తువుల్ I కానని భంగి గర్మములు గైకొని కొందఱు కర్మ బద్ధులై I కానరు పిష్ణు; కొందఱట గందు రకించిన పైష్ణవాంఘ్రి సంస్థాన రజోభిషిక్తులగు సంహృత కర్మలు దానపేశ్వరా II( 7 - 5 - 182 ) ( బ్రహ్మ జ్ఞానము లేక కేవలము కర్మలు చేయుట యందే ఆసక్తి కలిగి వాటి వలన కలిగే ఫలముచే బద్ధులయిన వారు గుడ్డి వారి వలే గమ్యస్తానమైన పరమ పదమును పొందలేరు. భగవద్భక్తి కలిగి కర్మ నిర్మూలనము చేసు కొనినవారు సరియైన మార్గమున పోయి బ్రహ్మసాక్షాత్కారము పొందెదరు.

85. **అంబత్రయము** : జ్ఞానాంబ, భ్రమరాంబ, మూకాంబ.

86. **అంబరం** :

1. ఉత్తరీయము; వస్త్రము; ఆకాశము; పరలోకము.

2. అంబః శబ్దః తం రాతి ధత్తే. ( శబ్దమును ధరించునది ఆకాశము. శబ్దము ఆకాశము యొక్క గుణము- ఆకాశము)

87. **అంబరాంబరుడు** : ఆకాశము వస్త్రముగా గలవాడు, దిగంబరుడు, బట్ట కట్టని వాడు, శివుడు.

88. **అంబుజ గర్భుడు** :

1. చతుర్ముఖ బ్రహ్మ.

2. తాను పుట్టుకకు పద్మము - పద్మాకారముగానున్న శ్రీ మహాపిష్ణుని నాభి - గర్భ స్తానముగా గలవాడు.

3. పిష్ణువు కడుపులోనున్న లోకములు పుట్టుటకు పద్మరూపముగానుండు బొడ్డులోనుండి పుట్టిన వాడు.

4. "క" తన జఠరములోపల దా I చిన లోకనికాయముల సృజించుటకును సా I ధనమగు సూక్ష్మార్థము మన I సునగని కాలానుగత రజోగుణమంతన్ II "సీ" పుట్టించె; దద్గుణంబున బరమేశ్వరు నాభిదేశమునందు నళిన నాళ I ముదయించె, మఱియు నప్ప యోరుహ ముకుళంబ గర్మబోధితమైన కాలమందు I దన తేజమున బ్రవృద్ధంబైన జలముచే జలజాస్తుగతి బ్రకాశంబు నొంద I జేసి, లోకాశ్రయస్థితి సర్వ గుణ పిభాసిత గతి నొప్పు రాజీవమందు I నిజకళా కలితాం శంబు నిలిపి దాని I వలన నామ్నాయ మయుడును వరగుణుండు నాత్మయోనియునైన తోయజ భవుండు Iసరిపి జతురాననుండునా జననమయ్యె II (శ్రీ మదాంధ్ర మహాభాగవతము -3 - 8- 274,275)

5. "యన్నాభి పంకజ భవః కమలాసనస్యాత్ "- (శ్రీ రామ కర్ణామృతం - 3 - 112 ).

89. **అంభః** :

1. నీరు.

2. " రసతన్మాత్రాత్ అంభః అభూత్ " ( సూక్ష్మ రూపములోనున్న రస తన్మాత్ర వలన జలము కలిగెను).

90. **అంభశ్శయనుడు** :

1. పిష్ణువు; నీటిలో శయనించువాడు. పిష్ణువు పాలసముద్రమున శేషశయ్యపై శయనించు వాడు అని పురాణ ప్రసిద్ధి. " ఈ మఱ్రియాకొకో యేకార్ణవమునాడు శేషాహిశాయికి సెజ్జయయ్యె " -

www.akshamala.org

(శ్రీనాధుడు). (చూడుము : - నారాయణుడు )

2. "అమ్మహాత్ముండు లీలార్థంబై జగత్సర్జనంబు సేయు తలంపున బ్రహ్మాండంబు వినిర్భేదించి, తనకు సుఖ శయనంబు నపేక్షించి మొదల జలతత్వంబు సృజియించె. స్వతః పరిశుద్ధుండు గావున స్వసృష్టంబై యేకార్ణవాకారంబైన జలరాశియందు శయనంబు జేయుటంజేసి "శ్లో" ఆపోనారా ఇతి ప్రోక్తా ఆపోవై నరసూనవః। అయనం తస్యతాః పూర్వం తేన నారాయణః స్మృతః " యను బ్రమాణము చొప్పున నారాయణ శబ్దవాచ్యుండు ' ( శ్రీమదాంధ్ర మహాభాగవతము - 2 -10 - 208).

91. <u>అంభోనిధి</u> :

1. అంభాంసి దేవాదయో అస్మిన్నిధీ యంతే ఇతి అంభోనిధిః (శ్రీ శంకరః ) (అంభాంసి అనగా దేవతలు మొదలైనవారు. వీరికి నిధి, నివాసము అయిన వాడు - భగవంతుడు)

2. "తాని వా ఏతాని చత్వార్యంభాంసి దేవాః, మనుష్యాః పితరో అసురాః " ఇతి శ్రుతేః - " (దేవతలు, మనుష్యులు, పితరులు, అసురులు - ఈ నలుగురు అంభస్సులు. అని శృతి చెప్పుచున్నది. వీటికి నిధి అయినవాడు)

92. <u>అంభోలోకము</u> : అంభశ్శబ్ద వాచ్యో లోకో ద్యులోకాత్ పరస్తాత్ ఇత్యర్థః (ద్యులోకమునకు పైన ఉన్న లోకము అంభోలోకము)

93. <u>అంశ</u> :

1. కళ; భాగము; వంతు.

2. ఏకద్రవ్యైక దేశత్వం హి అంశత్వం. ( ఒకే వస్తువు ఒకే దేశమందుండుట అంశత్వము).

3. అంశత్వం నామ ఏకవస్త్వేక దేశత్వం. (అంశత్వమనగా ఒకే వస్తువు ఒకే దేశమందుండుట - ఒకే చోట నుండుట).

4. "మమైవాంశో జీవలోకే జీవభూతః సనాతనః " ( శ్రీమద్భగవద్గీత - 15 - 18) (నాయొక్క అంశయే జీవలోకములో జీవుడై యున్నాడు. అగ్ని నుండి బయలువెడలు విస్ఫులింగములవలె - అగ్నితునకలవలె - పరమాత్మ అంశయే జీవలోకములో, ప్రతి జీవిలోను జీవరూపముగా నున్నది. పరమాత్మ అంశి - అంశములు కలది -జీవుడు పరమాత్మయొక్క అంశ. ఇందువలననే జీవ, పరమాత్మలకు - జీవేశ్వరులకు - అంశాంశి సంబంధము).

5. "తే సర్వే సర్వ భూతస్య విష్ణోరంశ సముద్భవాః " (విష్ణు పురాణము) (వారందఱూ సర్వ భూతములు తానే అయిన-సర్వము తానే అయిన-విష్ణువు యొక్క అంశవలన పుట్టినవారు).

6. "విష్టభ్యాహమిదం కృత్స్న మేకాంశేన స్థితో జగత్ ॥" ( శ్రీమద్భగవద్గీత - 10 - 42). (" వ్యాప్యైక దేశ మాత్రేణ జగత్సర్వమహం స్థితః ) (గీతాభావ ప్రకాశము - 10 - 171). ఈ జగత్తు అంతయు ఒకే చోట ఒకే వస్తువుగా ఉన్నదానినిగా నేను నా అంశతో ప్రవేశించి వ్యాపించి యున్నాను. ఇదంతా నా అంశయే ఇతరమేమీ లేదు. ( పరమాత్మ యొక్క ఒకే ఒక అంశ చేతనే ఈ విశ్వమంతయు ఉత్పత్తి అయినది. మొదట -సృష్టికిపూర్వము - భగవంతుడు ఒకడే ఉండెను. అతనిలోనుండి, ఒకదానిలోనుండి ఒకటిగా, మహత్తత్త్వము మొదలు గడ్డిపోచవఱకు గల వస్తువులన్నియు పుట్టినవి. అనగా, యీ ప్రపంచములోని వస్తువులన్నియు పుట్టుకు ఒకే ఒకటి కారణము. అదియే భగవంతుడు. ఒక బీజములోనుండి ఒక మొలక పుట్టి, అది పెద్ద చెట్టుగా పెరిగి, దాని వలన మొదటి బీజము వంటి బీజములు పుట్టి, వాటిలో నొక్కొక్క బీజము మఱల ఒక్కొక్క చెట్టు అగుచు ఈ ప్రకారముగా ఆ మొదటి బీజమే అనంతముగా వృద్ధి పొందుచున్నట్లు ఈ సృష్టి మొదటిలో భగవంతునిలోనుండి ఒక దానిలో నుండి ఒకటిగా పుట్టిన సమస్త వస్తువులుగా అనంతముగా పుట్టి యీ ప్రపంచము అయినది. అందుచేత ఈ ప్రపంచమంతా పరమాత్మయొక్క ఒకే ఒక అంశ వలన - బీజము వలన - విస్తరించి యున్నది - మొదటి బీజములోని సత్తాస్ఫూర్తియే

www.akshamala.org

తర్వాత పుట్టిన బీజములన్నింటిలోను ఉండి సృష్టిని వ్యాపింప చేయును. " బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ సనాతనం I" - ( శ్రీమద్భగవద్గీత - 7 -10 ). ( నేను సృష్టికి ఆది బీజమునే కాకుండా, తర్వాత పుట్టిన ప్రతి వస్తువునకు అవి పుట్టుటకు బీజము నేనే. అన్ని కార్యములకు కారణము నేనే, అందుచేత అన్నిబీజములు నేనే. ఆ బీజములన్నింటిలోను నా అంశయే యున్నది". అందుచేత భగవంతునియొక్క ఒకే ఒక అంశచేతనే యీ జగత్తు అంతా పుట్టి, పెరిగి, వ్యాపించి, నిలబడియున్నది; అనగా ఒక్క భగవంతుడే, అతనియొక్క ఒకే ఒకటి అయిన అంశ ఈ జగత్తు అంతటిని అవేశించియున్నది - ప్రపంచ రూపముగా గాని, దానిలోని ఒక్కొక్క వస్తురూపముగాగాని, వాటిలోనున్న సత్తా స్ఫూర్తి గాని- చైతన్య రసముగాని - ఒకటే. ఆధునిక శాస్త్రజ్ఞులు కూడా యిప్పుడు ఈ సృష్టి అంతటిలోను ఉన్న అన్ని వస్తువులు, వాటి కారణ వస్తువులు. సృష్టి ప్రారంభములో ఒకే ఒక వస్తువునుండి పుట్టినవి అని అభిప్రాయ పడుచున్నారు).

7. శ్రీమద్భగవద్గీతలో చెప్పబడిన పై విషయమే శ్రుతిలో ఈ ప్రకారముగా చెప్పబడినది : - " పాదో అస్య విశ్వ భూతాని " (పురుష సూక్తము) (ఈ సమస్త భూతములు ఈశ్వరుని యొక్క పాదము, అంశ, భాగము )

8. జీవుడు ఈశ్వరాంశమే అయినను - తత్సమానశక్తి గల వాడే అయినను - జీవునిగా నున్నపుడు అవిద్యా వశమున ఆ శక్తి అంతర్హితమైనది. "అహం బ్రహ్మాస్మి " అను మహావాక్యము నర్థము చేసుకొని, అవలంభించి, తద్ధ్యానము వలన జీవుడు ప్రకృతిని మించి, తన శక్తిని గ్రహించి, పొందగలడు. అప్పుడు జీవుడు పరమాత్మతో ఏకమగును.- అనగా పరమాత్మనుండి వేరయిన అంశ మరల పరమాత్మలో (అంశిలో) చేరి లీనమై పోవును. (పరబ్రహ్మ ప్రకృతితోను దాని సత్వ రజ స్తమో గుణములతోను కలియుటచేత ఒక విధమైన ఆవరణచే కప్పబడి, తన దివ్య శక్తిని మఱచి, ప్రకృతికి వశుడై జీవరూపములో తిరుగుచు, సంసారములో పడి దానికి సంబంధించిన బాధలననుభవించుచూ, శాస్త్రము చదువుటవలన సంసారమును విడిచి " అహం బ్రహ్మాస్మి" (నేనే పరబ్రహ్మను అయితిని) అను జ్ఞానము సంపాదించి, యీ ప్రకృతి సంబంధమువదలి, తనతొలి రూపమైన కేవలత్వము - కైవల్యము - అనగా, ప్రకృతికి సంబంధించిన వస్తువు దేనితోను కలియక ఉండుస్థితి - ఏకత్వమును పొంది తన అంశి అయిన పరబ్రహ్మముతో కలిసి దానిలో లీనమై పోవును, తన అంశి యొక్క అంశయే తాను గనుక ).

9. అంశైః శక్తిభిః భజతే అధితిష్ఠతి సర్వాన్ స్తంబాది సర్వ పర్యంతాన్ ఇత్యంశ భాగః - పరిపూర్ణ రూపం. (స్తంబము మొదలు అన్నింటిలోను తన శక్తులతో అధిష్టించి యుండువాడు - పరిపూర్ణరూపము గలవాడు)

10. అంశేన పురుష రూపేణ మాయయా భోగో భజనం ఈక్షణం యస్యసః (అంశ అను తన పురుషరూపముతో మాయతోగూడి భోగించువాడు. ప్రకృతి - మాయ - పురుష సంయోగము వలననే సృష్టి జరుగుచున్నది.

11. "అంశేన మాయాయాః గుణావతారరూపాః భోగాః భేదాః యస్య సః." (తన అంశచేత మాయ యొక్క త్రిగుణములకు-సత్వ రజస్తమములకు-సంబంధించిన అవతార రూపములను అనుభవించువాడు)

12. అంశాః ఏవ మత్స్య కూర్మాది రూపాః భజనీయాః నతుసాక్షాత్ స్వరూపం యస్యసః - (మత్స్యావతరము, కూర్మావతారము మొదలగు అవతారరూపములు తన అంశవలననే ధరించినవి. ఆరూపములు భజనీయములుకాని పరమాత్మయొక్క సాక్షాత్ స్వరూపముకాదు, స్వస్వరూపముకాదు).

93A. **అంశములు** : " నామము, రూపము, అస్తి, భాతి, ప్రియము అనునవి అయిదు అంశములు - భాగములు - ఇవిప్రతిపదార్థమందు గలవు. ' ఘటము ' అను అక్షరములు నామము. ఘటము అను వస్తువు రూపము . ' ఘటము ఉన్నది ' - వస్తువురూపము గలది ఉన్నది అనుట ' అస్తి '. ఘటము

www.akshamala.org

ప్రతీతమైనది- అనుట ' భాతి ' ఘటము ఉపయోగముకలది ప్రియము. అస్తి, భాతి, ప్రియము అను మూడు అంశములు అన్ని పదార్ధములందు వ్యాపకముగా నున్నవి. నామము, రూపము అను రెండు అంశములు వ్యభిచారులుగానున్నవి - కొన్ని చోట్ల ఉండునవి, కొన్ని చోట్ల ఉండనివి. ఈ ప్రపంచమంతయూ - దానిలోనున్న వస్తువులన్నియు - నామరూపములు గలవి." ( చూడుము : - ' అంశపంచకము ' , ' నామరూపములు ' ).

94. **అంశపంచకము** :

1. ' అస్తి, భాతి, ప్రియం, రూపం, నామ చేత్యంశ పంచకం। ఆద్యం త్రయం బ్రహ్మరూపం జగద్రూపం తతోద్వయం ॥ ఇతి శృతేః అస్తి భాతి ప్రియ మితి యద్యత్ వ్యవహృతం తత్సచ్చిదానాందం బ్రహ్మ, యద్యత్ ప్రియం తదేవ బ్రహ్మ సుఖం ఇతి బోద్ధవ్యం. (ఈ కనబడుచున్న జగత్తు రెండు భాగములు : - సత్, అసత్. సత్ అనగా బ్రహ్మ, -" ఓం తత్సత్ " ఇతి - 'ఓం ' అనినను, తత్ అనినను, సత్ అనినను పరబ్రహ్మమే చెప్పబడుచున్నది. ' అసత్ ' అనగా మాయా స్వరూపమగు ప్రపంచము. అస్తి, భాతి, ప్రియం అనునవి అంశపంచకములోని మూడు అంశలు బ్రహ్మాంశలు, మిగిలిన రెండు - నామము, రూపము అనునవి - మాయారూపములో ఉన్న జగత్తు).

(అస్తి= కలదు; భాతి= ప్రకాశించుచున్నది; ప్రియం= ఇష్టమైనది; రూపము= కంటితో చూచుటకు వీలగు నట్లు ఒక ఆకారము కలది; నామము = ఈ ప్రకారము కనబడం దానికి వ్యవహారము నిమిత్తము వాడుకలో ఇచ్చిన పేరు;- ఈ ఆకారము గలవాడు మనిషి; ఇది పశువు; ఇది పక్షి-వీడు రాముడు -అను మొదలగునవి నామములు).

95. **అంశలింగం** : చేతనా (చైతన్యము గలది )

96. **అంశాంశజులు** :

1. భగవదంశలో పుట్టినవారు.

2. " మ " హర పంకేజ భవామరాదులు, మరీచ్యాది ప్రజానాధులో । యర విదాంక్ష । రమా వ్యాదేశః భవదీయాంశాంశ సంభూతులై । పరగం దావక లీలకై సెగడు నీ బ్రహ్మాండమున్---- " (శ్రీమదాంధ్ర మహాభాగవతము -4 -7 - 201)

3. "మ" సరసింబాసిన బారు కాలువల యోజన్ విష్ణునందైన శ్రీ । కరనానావతారముల సంఖ్యాతంబు లుర్వీశులున్ । సురలున్ బ్రాహ్మణ సంయమీంద్రులు మహర్షుల్ విష్ణునంశాంశజులే --- ॥" ( శ్రీ మదాంధ్ర మహాభాగవతము - 1 - 3 - 27)

97. **అంశాంశిభావము** :

1. జీవేశ్వరులకు అగ్నివిస్ఫులింగములకు వలె అంశాంశి సంబంధము కలదు. కనుక జీవుడు ఈశ్వరుని అంశమువంటివాడు. అంశములు గలవాడు అంశి, అంశిలోనుండి పుట్టినవి అంశములు - అగ్నిలోనుండి విస్ఫులింగములువలె. అందుచేత అంశములకు, అంశికిగల సంబంధము అంశాంశి భావము

2. "మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతనః ।-"(శ్రీమద్భగవద్గీత -15 - 7). (చూడుము - ' అంశ ' -4)

3. భగవతః అంశః పురుషః, తస్య అంశః మాయా, తస్యాః అంశాః గుణాః, తేషాంభాగః పరమాణుమాత్రలేశః. (భగవంతుని అంశ పురుషుడు, అతని అంశ మాయ, మాయ యొక్క అంశ త్రిగుణములు - సత్వరజస్తమో గుణములు - గుణములయొక్క అంశ (భాగము) పరమాణువు)

98. **అంశుమాన్** :

1. రశ్మిమాన్ ( కిరణములు కలవాడు).

2. అంశవః అస్యసంతి ఇత్యంశమాన్, ప్రకాశమానః ఇత్యర్థః. (కిరణములు కలవాడు, ప్రకాశము కలవాడు, ప్రకాశించువాడు)

3. అంతర్బహిర్వ్యాప్తిమాన్ (లోపల, పైన వ్యాపించి యుండువాడు)

www.akshamala.org

99. <u>అంశుమాలి</u> : అంశవః మాలేవ యస్యసః.(కిరణములు మాలికగా కలవాడు - సూర్యుడు )

100. <u>అకం</u> : నాస్తికం సుఖం యస్మాత్ నకం. ( దేనివలన సుఖము లేదో, అది, సంతోషము లేమి; బాధ; పాపము)

101. <u>అకరణః</u> :

1.కరణాయత్త జ్ఞానరహితః; కార్యం శరీరం కరణం ఇంద్రియంచ న విద్యతే - అప్రాకృతశరీరేంద్రియ తదా యత్త జ్ఞానరహితః, నిత్యనిరూపాధిక సార్వజ్ఞ జ్ఞానాశ్రయః ఇతితదర్థః, సార్వజ్ఞస్య నిరూపాధికస్ఫురణాయ. (ఇంద్రియములద్వారా కలుగు జ్ఞానము లేనివాడు. కార్యము అనగా శరీరము, కరణము అనగా ఇంద్రియము - ఈ రెండు లేనివాడు. అప్రాకృతమైన శరీరేంద్రయములున్నూ, వాటి చేత పొందబడ్డ జ్ఞానమున్నూ, లేనివాడు. ఉపాధి లేకయే నిత్యము సర్వజ్ఞత్వమునకు ఆశ్రయమైనవాడు - ఉపాధి లేకుండగనే సర్వజ్ఞత్వము కలిగియుండు వాడు భగవంతుడు).

2. కరణసంబంధ రహిత ఏవ. (ఇంద్రియములతో సంబంధము లేనివాడు)

3. అంతః కరణరహితః. (అంతః కరణము లేనివాడు, లోపలి ఇంద్రియము - మనస్సు - లేనివాడు)

102. <u>అకర్ణః</u> : కర్ణరహితః, సర్వేంద్రియరహితో సర్వవృత్తి సాక్షీత్యర్థః. "శృణోత్యకర్ణః" ఇతి శ్రుతిః. ( ఏ విధమైన ఇంద్రియములు లేకపోయినను అన్ని ఇంద్రియముల వృత్తికి-వ్యాపారమునకు, అవి చేయుపనులకు- సాక్షి అయినవాడు. "శృణోత్యకర్ణః" - చెవులు లేకపోయినను వినుచున్నాను - అని శ్రుతి చెప్పుచున్నది. పరమాత్మ నిరవయవుడు - అవయవములు లేనివాడు. అందుచేత వినుటకు చెవులు లేకపోయినను అందఱి చెవులకు తన సత్తాస్ఫూర్తినిచ్చి, తద్వారా అందఱిని వినునట్లు చేయువాడు, కనుక అన్నియు వినువాడు).

103. <u>అకర్త</u> :

1. ఏకార్యమును చేయనివాడు.

2. అకర్మవశ్యతయా పుణ్యపాపయోః అకర్తా. (కర్మకు వశుడు కానందున పుణ్యపాపములు చేయనివాడు)

3. గమనాగమనాది సాంసారిక ప్రవృత్తి రహితః (గమనాగమనములు-చావుపుట్టుకలు మొదలగుగా గల సంసారమునకు సంబంధించిన ప్రవృత్తి లేనివాడు).

4. కర్తృత్వాది సంసార ధర్మ రహితః పరమేశ్వరః ఇత్యర్థః (కర్తృత్వము మొదలగు సంసారమునకు సంబంధించిన ధర్మములు లేని వాడు).

5. అయమాత్మా విశ్వరూపః విశ్వకల్పనాధారతయా,విశ్వసత్తాస్ఫూర్తి ప్రదత్వాత్, తద్వికారస్పష్టత్వాత్ అకర్తా. (విశ్వరూపుడైన - విశ్వమే రూపముగాగలవాడైన - ఈ ఆత్మ విశ్వమును సృష్టించి ధరించుట చేతను, విశ్వమునకు తన సత్తస్ఫూర్తి నిచ్చుటవలనను, వికారములను సృష్టించుట వలనను అకర్త).

6.అనాది త్వాన్నిర్గుణ త్వాత్పరమాత్మాయమవ్యయః। శరీర స్థోపి కౌంతేయ నకరోతి నలిప్యతే। యథా సర్వగతం సౌక్ష్మా దా కాశం నోపలిప్యతే। సర్వత్రావస్థితో దేహే తథాత్మా నోపలిప్యతే ॥ (శ్రీమద్భగవద్గీత -13 -31, 32). (అన్నింటిలోను ఉన్నప్పటికి వాటికంటే సూక్ష్మమైనదగుటవలన ఆకాశము దేనినీ అంటదు. ఆ ప్రకారమే అనాది యగుటవలనను, జన్మ లేనివాడగుటచేతను, త్రిగుణములు లేనందువలనను అవ్యయుండైన పరమాత్మ శరీరములో ఉన్నప్పటికీ ఏ కర్మను చేయుటలేదు - శరీరము కర్మలు చేయుచున్నను ఆకర్మలు ఈ పరమాత్మను అంటవు. అందుచేత పరమాత్మ అకర్త).

7. "ఏవం జన్మాని కర్మాణి హ్యకర్తుర జనస్యచ । వర్ణయంతి స్మ కవయొం వేదగుహ్యాని

www.akshamala.org

వ్యాప్తతేII" ( శ్రీమద్భగవద్గీత -1 -3 -35). (జన్మము లేనటువంటివన్నీ, కర్త గానటువంటివన్నీ పరమాత్మకు కవులు అవతారములలో జన్మము నెత్తినట్లు, కర్మలు చేసినట్లు వర్ణించుచుందురు).

8. "చ" జననములేక కర్మములు జాడలబోక సమస్త చిత్త వర్తను దగు చక్రికింగవులు దారవదంబుల జన్మ కర్మముల్ Iవినుతులు సేయుచుందురు; వేదరహస్యములందు నెందు జూ I చిన మతి లేవు జీవునికి చెప్పిన కైవడి జన్మ కర్మముల్ II ." (శ్రీమదాంధ్ర మహాభాగవతము - 1-3-31).

9. "క" హరి నరులకెల్ల పూజ్యుడు I హరి లీలామనుజుడును గుణాతీతుడునై I పరగిన భవ కర్మంబుల I బొరయుండుట; హరికి గర్మములు లీలలగున్ II ". (శ్రీమదాంధ్ర మహాభాగవతము - 3 - 1 - 73)

10. "క" మాయా గుణానుగతుడై I పాయక నానావిధ ప్రపంచం బితడే చేయుననితొాచు నేమియు I జేయడ సంగుండకర్త సిద్ధము వత్సా II " (శ్రీ సీతారామాంజనేయ సంవాదము - 1 - 83).

11."మ" ధరణీశోత్తమ! భూత సృష్టినిటు సంస్థాపించి, రక్షించు, నా! హరి కర్తృత్వము నొల్ల డాత్మగత మాయా రోపితం జేసి తా I నిరవద్యుండు, నిరంజనుండు, బరుడున్ నిష్కించనున్ డాద్యుడున్ I నిర పేక్షుండును నిష్కలంకు డగుచున్ నిత్యత్వమున్ బొందెడిన్ II " (శ్రీ మదాంధ్ర మహాభాగవతము - 2 - 10 - 280). (ప్రపంచమునకు సృష్టి, స్తితి లయములు చేయు చున్నప్పటికిన్నీ, ఈ కర్మలు తనలో నున్న మాయ చేయు చున్నందువల్ల పరమాత్మకి కర్తృత్వము లేదు. ఆ కర్మల ఫలము భగవంతుని అంటదు).

12. "మ" జననం బెందునులేని యీశ్వరుడు దా జన్మించు టెల్లర్ విరో I ధినిరాసార్థము; వీత కర్ముడగు నద్దేవుండు కర్మ ప్రవర్తనుడౌ టెల్ల జరాచర ప్రకట భూత శ్రేణులం గర్మవ I ర్తనులంజేయ దలంచి కాక, గలవే దైత్యారికిం గర్మముల్ II". (శ్రీమదాంధ్ర మహాభాగవతము - 3 - 2 - 72). (అజుడు అనాదియగుటచేత జన్మమే లేని పరమాత్మ అవతారములెత్తి కర్మలు చేయుట విరోధులను శాసించుటకు తాను కర్మలు చెసినయెడల తనను చూచి లోకులు కర్మ చేయుదురు అను ఉద్దేశముతో కర్మలు చేసెను. అంతే కాని జన్మమే లేని వానికి కర్మలు చేయుటే లేదు. అందుచేత భగవంతుడు అకర్త).

13." కర్తృ త్వమపి భోక్తృత్వం నాధత్వయి నవిద్యతే I బుద్ధ్యాత్వం ప్రతిబింబేన కర్తా భోక్తాచ గీయసే II" ( శివ పురాణం). (కర్తృత్వము గాని భోక్తృత్వముగాని నీ యందు కనబడదు - లేదు. బుద్ధి యందు నీ ప్రతిబింబ ముండుటచేత నీవు కర్తయని భోక్తయని చెప్పబడుచున్నావు).

14. 'సర్వభూతాని కౌంతేయ ప్రకృతిం యాంతి మామికాం I కల్పక్షయే పునస్తాని, కల్పాదౌ విసృజామ్యహం II ప్రకృతిం స్వామ విష్టభ్య విసృజామి పునః పునః I భూత గ్రామ మిమం కృత్స్నమవశం ప్రకృతిర్వశాత్ II నచ మాంతాం కర్మాణి నిబధ్నంతి ధనంజయ I ఉదాసీన వదాసీన మసక్తం తేషుకర్మసు I మయం ధ్యక్షేణ ప్రకృతిః సూయతే నచరాచరం I హేతునానేన కౌంతేయ జగద్విపరివర్తతే II"( శ్రీమద్భగవద్గీత -9 - 7 to 10 ) పై శ్లోకమునకు వ్యాఖ్యానము : - "భూతవర్గ మిమం కృత్స్నం తారతమ్యాన్వితం సృజన్ I నతత్కర్తృత్వ సంబంధం భజామీత్యాహ మాపతిః IIసృష్టి స్తితిలయాఖ్యాని క్రియమాణాని మాయయా I మాయావినేవ కర్మాణి తాని స్వప్నదృశేవచ I నిగ్రహానుగ్రహాను గ్రహాఖ్యాం వాన నిబధ్నంతి మాం హరిం I మిధ్యా త్వాన్నైవకుర్వంతి పుణ్య పాపాది భాగినం I ఉపేక్షకో యధా కశ్చిద్ద్వయోర్వివదమానయోః I జయాజయాద్య సంసర్గీ తత్రాస్తే నిర్వికారధీః I నిర్వికారతయా తద్వదాసీనం నిరహం కృతిం I తేషు కర్మసు తస్మాన్మాం ననిబధ్నంతి తాన్యపై I అన్యస్యాపి ఫలాసంగాభావో నిరభిమానితా Iసర్వకర్మ స్వబంధస్య కారణం హరిణేరితం II' (గీతాభావ ప్రకాసము - 9 - 64 to 69)

www.akshamala.org

(భూతములన్నింటిని తారతమ్యములు గలవిగా - ఒకదానికి ఇంకొకదానికి హెచ్చు తగ్గులు గలవాటినిగా, అనగా ఒకరిని బీదవారినిగాను, ఇంకొకరిని గొప్ప వారిని గాను, ఒకడిని సుఖము అనుభవించువాడినిగాను, ఇంకొకడిని దుఃఖమనుభవించువాడుగాను, ఒకడిని స్ఫురద్రూపుడుగాను, ఇంకొకడిని కురూపిగాను, ఒకడిని సన్మార్గుడుగాను, ఇంకొకడిని దుర్మార్గుడుగాను, ఈ విధముగా తేడాలతో, అందఱిని ఒకలాగున కాక - సృష్టించి యీ కర్మకు సంబంధించిన కర్తృత్వము తనకు లేదు, దానికి తాను కర్త గానని శ్రీకృష్ణ భగవానుడు చెప్పెను. సృష్టి స్తితి లయములను కర్మలు ఒక ఇంద్రజాలికుడు వలె, కలలో జరిగినవాటివలె మాయచే నిర్మింపబడుచున్నవి. ఈ కర్మలో నిగ్రహించినా, అనుగ్రహించినా అవి నన్ను బంధించవు. ఇదంతా మిథ్య గనుక వాటివలన కలుగు పుణ్యపాపములు నావి కావు. ఇద్దరు వివాదము సలుపు చున్నపుడు వారి జయాపజయములతో సంబంధము లేకుండా, వికారబుద్ధి లేకుండా తటస్తముగా ఉండి, ఉపేక్ష చేస్తూ ఉండువాడు వలె నేను, స్వతః నిర్వికారుడగుటచేతను, అహంకారము లేనివాడనగుటచేతను - అనగా, ఈ పని నేను చేయుచున్నాను అనుభావము లేకపోవుటచేత - ఆ కర్మలు (సృష్టి స్తితి లయములు, వాటికి సంబంధించిన పుణ్య పాపములు, మంచి చెడ్డలు ) నన్ను బంధించవు. ఈ రీతిగా బంధము లేకుండుట నాకే కాదు, ఎవరైన చేయుకర్మ యొక్క ఫలమందాసక్తి లేక చేయుదురో - నేను చేయుచున్నాను అను అహంకారము లేక చేయుదురో - అట్టివారినికూడా ఆకర్మలు బంధించవు). (భూత గ్రామం సృజామీతి తధోదాసీనవత్ స్తితిః । ఇత్యన్యాన్య విరుద్ధం స్యాత్ ఇత్యా శంక్యాహ మాధవః । మయా దృఙ్మాత్రరూపేణాధ్యక్షేణా విక్రియాత్మనా । నియంత్రా ప్రకృతిర్మాయా భాసకేనావ భాసతా । సత్వాదిభిరనిర్వాచ్యో త్వాద యత్యఖిలం జగత్ । మాయా వినా శ్రితా మాయా యధాస్తం గజాదికం । సృజత్యహం తధాధ్యస్తం సృజామీదం చరాచరం । సత్వహం సర్వకార్యాత్మా మాయా భాసనమాతరా । వ్యాపారాంతరమప్యస్యత్ర విదధే విక్రియాతిగః । అనేనాధ్యక్ష భానేన నిమిత్తేన చరాచరం । జననాది వినాశాంతం వికారమనుయాత్యదః । అతోహం భాసకత్వాఖ్య వ్యాపారేణ సృజామి తత్ । తావతా సూర్యవన్నాస్తి కర్తృత్వం మమ సర్వధా । ఉదాసీన వదాసీనమిత్యుక్తేర్న విరుద్ధతా । " అస్య ద్వై తేంద్ర జాలస్య యదుపాదాన కారణం । అజ్ఞానం తదుపాశ్రిత్య బ్రహ్మ కారణముచ్యతే ।" అపూర్వానపరం బ్రహ్మ తస్య కార్యం న కారణం । అధిష్టానమాత్రేణ కారణం బ్రహ్మ గీయతే । ఇత్యుక్తేరపి హేతుత్వం మాయయా నతు వస్తుతః । ప్రవృత్తి ః సర్వ జగతః చిదదీనా నదైవహి । అతస్తదుభయం నైవ విరుద్ధంస్యాత్పరస్పరం ॥ (గీతాభావ ప్రకాశము - 9 - 70 to 80 )

(" భూతములన్నింటినీ నేను సృజించుచున్నాను." అని ఒక చోట, " ప్రకృతి - మాయ - భూతములను సృజించుచున్నది, నేను ఉదాసీనునివలె ఊరక చూచుచుందును" అని మఱియొకచోట చెప్పబడినది. ఈ రెండు వాక్యములు ఒకదానికొకటి విరుద్ధముగానున్నవి శంక - అనుమానం - ఉండునేమో అని ఆ శంక తీర్చుటకు భగవంతుడు - శ్రీ కృష్ణుడు - ఈ క్రింది విధముగా స్పష్టము చేయు చున్నాడు : - దృఙ్మాత్ర రూపుడు - సాక్షి, ఊరక చూచువాడు - అధ్యక్షుడు, అవిక్రియుడు, నియంత అయిన నాయొక్క కాంతి చేత -సత్తాస్ఫూర్తిచేత - భాసమానమైనదై, అనిర్వచనీయమగుటచేత మాయ యనబడు ప్రకృతి యీ సమస్త జగత్తును పుట్టించును. మాయావి చేత ఆశ్రయించబడినట్టి మాయ అధ్యస్తమైన ఏనుగు మొదలగువానిని సృజించినట్లు నాచేత నధ్యస్తమైన ఈ సకల చరాచర జగత్తును సృష్టించుచున్నాను. నేను మాయాంతర్గతుడను మాత్రమే కాని సమస్త కార్యములను చేయువాడను కాను. మాయావికారమునతిక్రమించి ఏ పనినైనను చేయను. మాయలో అధ్యక్షుడుగా నేను ఉండిన కారణముచేత ఈ చరాచర జగత్తంతయు, జన్మము మొదలు నశించువరకుగల మార్పులను (వికారములను) పొందుచునుందును. అందునుండి నేను మాయలో భాసమానుడనై యుండి సత్తాస్ఫూర్తి కలిగించుటచేత ఈ జగత్తును సృష్టించుచున్నాను- అట్లు అయినను నాకు

సూర్యునివలె ఏ ప్రకారముగానైనను కర్తృత్వము లేదు. అందుచేత నేను సృష్టిస్తున్నాను అన్న మాటకు, మాయ సృష్టి చేయుచు నుండగా నేను ఉదాసీనుడువలె తటస్తముగా చూచుచు ఊరకుండువాడను అను మాటకు, పరస్పరము విరుద్ధము లేదు ఈ ద్వైతేంద్ర జాలమునకు అజ్ఞానము పాదాన కారణము. ఈ యజ్ఞానము నాశ్రయించు కొనుట చేత నేను కారణమని చెప్పబడుచున్నాను. బ్రహ్మకు పూర్వమేమీ లేదు, తర్వాత కూడ ఏమియు లేదు - ముందు, వెనుక ఏమియులేదు. అనగా బ్రహ్మ కారణము కాదు, కార్యముకాదు. మాయను - ప్రకృతిని అధిష్టించియుండుటచేత మాయ చేయు పనికి బ్రహ్మయే కారణమనిచెప్పబడు చున్నాడు. ఈ ప్రకారము బ్రహ్మ కారణమని చెప్పబడుటకూడా మాయవలననే, వాస్తవముగా కాదు. ఈ సమస్త జగత్తు యొక్క ప్రవృత్తి చిన్మాత్రము యొక్క అధీనములో నున్నది. చిద్రూపుడు తన సత్తాను ప్రతి వస్తువునకు నిచ్చి ప్రతిదానిచేత దానికి నిర్ణీతమైన పనిని చేయించును.

15. " చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగశః । తస్యకర్తారమమాం విద్ధ్య కర్తారమప్య వ్యయం ।నమే కర్మాణి లింపంతి నమే కర్మఫలే స్పృహా ॥ "(శ్రీమద్భగవద్గీత - 4 -13 ,14) ఈ శ్లోకమునకు వ్యాఖ్యానము : -"వ్యవహారదృశా తస్య చాతుర్వర్ణ్యస్య సర్వ శః కర్తారం సంతమపిమాం పరమార్ధ దృశా (అ) వ్యయం ।విద్ధ్యకర్తారమక్షీణ స్వభావామి నహం కృతం । నిర్వికారతయా సంతం మాం జ్ఞా త్వా ముచ్యతే భయాత్ ॥ - - - కర్మాణి విశ్వ సృష్ట్యా దీన్యహంకార మీశ్వరం । దేహాద్యారంభకత్వేన న మాం బధ్నంతి చిద్ఘనం । నవా మమాప్త కామస్య తృష్ణా కర్మఫలేయతః । కర్తృత్వాభినివేశేన తద్ధైవ ఫలతృష్ణయా । లింపంత్యజ్ఞాం స్తు కర్మాణి తదభావాన్న మాం హం ॥ (గీతాభావ ప్రకాశము - 4 - 90 - 94)

(సత్వరజస్తమములను మూడుగుణములు అనేక విధములుగా హెచ్చు తగ్గులతో కలిసియుండుటనుబట్టి ఈ గుణములవలన కలిగిన శరీరములున్నూ, అనేక విధములుగా నుండును. అన్ని శరీరములలోను త్రిగుణములయొక్క కూటమి ఒక్కరీతిగా నుండదు. అందుచేత అందఱు ఒకే శీలము - గుణము - గలవారుగా నుండరు. ఇంతే గాక, వారు వారు చేయు కర్మలననుసరించి ఫలము ననుభవించుటకు - వేఱు వేఱు శీలములు - గుణములు - గల శరీరములు పొందుదురు. అందుచేత నీ త్రిగుణములను కర్మములను అనుసరించి సృష్టి ప్రారభములో నేను నాలుగు వర్ణములను నిర్మించితిని. త్రిగుణములలోసత్వగుణము ప్రధానముగా కలిగియుండి, శమము, దమము మొదలగునవి కలవారు విప్రులు, రజోగుణము ముఖ్యముగానుండి సత్వగుణము తక్కువగా నున్న వారు క్షత్రియులు. వారు చేయవలసిన కర్మ శౌర్యము - యుద్ధము - మొదలగునవి. రజోగుణము ముఖ్యముగానుండి హెచ్చుగానుండి - తమోగుణము తక్కువగా నున్న వారు వైశ్యులు. వ్యవసాయము మొదలగు కర్మ చేయువారు, తమోగుణము ప్రధానముగానుండి శుశ్రూష మొదలగు పనిచేయువారు శూద్రులు. ఈ ప్రకారముగా వేఱు వేఱుగా వర్ణములను మనుష్యులలో కల్పించుటవలన భగవంతునికి దీని కర్తృత్వము కలుగదా అను సంశయము నివారించుటకై శ్రీ కృష్ణ పరమాత్మ ఆ సంశయము తీరునట్లుగా శ్రీమద్భగవద్గీతా శ్లోకములలో ఈ క్రింది విధముగా చెప్పెను : - పైన చెప్పిన నాలుగు వర్ణములను వ్యవహారికముగా భగవంతుడు చేసినది యని అనిపించినను, దీనికి కర్త భగవంతుడే యని తోచినను, పారమార్ధికదృష్టిలో భగవంతుడు దీనికి కర్త కాడు. ఎందుచేత ననగా భగవంతుడు అవ్యయుడు - క్షీణించని స్వభావము గలవాడు-, అహంకారము లేనివాడు, నిర్వికారుడు - ఎన్నడూ మార్పు పొందకుండ, ఒకే తీరున నుండు వాడు. అహంకారి నశించువాడు, మార్పులు చెందువాడు, ఏ కర్మ చేసినను దాని ఫలము ననుభవించును. భగవంతుడు అట్టివాడుకాడు, కనుక అకర్తయే, ఆపనిచేయని వాడే. అందుచేత సృష్టి చేసినప్పటికీ, మనుష్యులను నాలుగు వర్ణములు వారిగా సృష్టించినను, భగవంతుడు అహంకారము లేనివాడగుటచేత, అన్ని విధములైన సంపదలు మొదలగునవి తన యధీనము లోనివే అయి

యున్నందున అన్ని కోరికలు తీరి యేకోరికలు లేనివాడు, చేసిన కర్మల ఫలమందాసక్తి లేనివాడు. నేను ఈ కర్మ చేసితిని యను అహంకారము గలవాడిని, కర్మఫలమందాసక్తి గలవాడిని కర్మలు బంధించును. అటువంటివాడు కర్త. నేను (భగవంతుడు) అటువంటివాడిని కానుకనుక, నేను చేసినట్లు కనబడు సృష్టి మొదలగు కర్మలు నన్ను బంధించవు. అందుచేత నేను అకర్తను - "అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే॥" ( శ్రీమద్భగవద్గీత - 5 - 12 ) ( కోరికతో కర్మలు చేసి ఫలమునాశించు వాడు బద్ధుడగును)

16. 'ప్రకృత్యైవ చ కర్మాణి క్రియమాణాని సర్వశః । యః పశ్యతి తదాత్మాన మకర్తారం సపశ్యతి ॥ " ( శ్రీమద్భగవద్గీత -13 - 29) ( ప్రకృతి చేతనే కర్మలన్నియు చేయబడుచున్నవి అని తెలుసుకొనినయడల పరమాత్మ అకర్తయే అని తెలుసుకొనును).

17. "త్యక్త్వా కర్మ ఫలాసంగం నిత్య తృప్తో నిరాశ్రయః । కర్మణ్యభి ప్రవృత్తోపి నైవ కించిత్కరోతి సః । నిరా శీర్యత చిత్తాత్మ త్యక్త సర్వపరిగ్రహః । శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషం । యదృచ్ఛా లాభ సంతుష్టో ద్వంద్వా తీతో విమత్సరః । సమః సిద్ధావ సిద్ధౌచ కృత్వాపి నబధ్యతే ॥" (శ్రీమద్భగవద్గీత - 4 - 20 to 23). "కర్తృత్వాహం కృతిం త్యక్త్వా ఫలే తృష్ణాంచ కర్మణి । పరానందాత్మలాభేన నిరాకాంక్షో (అ)ఖిలే ఫలే। దేహాద్యహంకృతేః శూన్యో దృష్టా దృష్టా శ్రయంతిగః । ఏవం భూతః ప్రవృత్తోపి లోకదృష్ట్యా యధావిధి । లౌకికే వైదికే వా(అ)సౌ కర్మణ్యారబ్ధ యొజితః । స్వదృష్ట్యా నిష్క్రియః సాత్మ దర్శన ధ్వస్తవిక్రియః । స్వే మహిమ్ని స్థితో ధీరో నైవ కించిత్కరోత్యసౌ ॥ వీత తృష్ణోవశే నీతం చిత్తం దేహేంద్రియైస్సహ । యేన నో(అ)త్యంత వైరాగ్యా త్యక్త భోగోపకారకః । ఏతాదృశోపి ప్రారబ్ధవశాద్భిక్షాటనాదికం । శరీరస్థితి మాత్రార్థే కాయికం వాచికం తధా ।మానసం కర్మ కర్తృత్వాధ్యస శూన్య ః సమాచరన్ । అకర్తాత్మదృశా నాసౌ ధర్మా ధర్మ ఫలం యతః । సంసార కించనాప్నోతి బాధితత్వాచ్ఛుభా సుభం । యతేరనిష్ట హేతుత్వాత్పుణ్య మవ్యస్య కిల్బిషం । లాభోవ్యా ప్రార్థితో (అ)యత్నాత్తేనాలం ప్రత్యయం గతః । శాస్త్రానుమత భిక్షాది లాభాత్ సంతుష్ట ఏవషా । స్వప్రయత్నం వినా(అ) లాభే శీతోష్ణాదిభి రర్థితః । ద్వంద్వైరక్షుబ్ధచిత్తో యో నిర్వైరః సర్వజంతుషు । శరీరస్థితి హేతోశ్చ లాభే(అ) లాభే (అ)వికారధీః । స్వానుభూత్యా సచాకర్త్రైవారోపితక్రియః । భిక్షాటనాదికం కృత్వా బంధం నాప్నోతి కించన ।ఫలాసంగ విహీనస్య నిర్గతాధ్యాసకస్యచ । నిర్వికల్పాత్మతత్త్వైక్య బోధే యస్యస్థితం మనః । ఈ దృశస్యాపి ప్రారబ్ధవశాల్లోక ప్రవృత్తయే । కుర్వతః కర్మ యజ్ఞాది విష్ణు ప్రీత్యర్థ మేవవా । సహాగ్రేణ ఫలేనైతత్కర్మజ్ఞస్య వినశ్యతి । ఫలంచాజన యిత్వైవ మూలోచ్ఛేదా ద్ధృశోక్తయా ॥" (గీతాభావ ప్రకాశము - 4 - 135 -153) (తను చేయు కర్మలందు ' నేను కర్తను ' అను అహంకారమును వదలి ఆ కర్మలవలన కలుగు ఫలము నందాసక్తి లేకయుండి, పరమానందలాభము పొందియుండుటచేత అన్ని విధములైన కర్మ ఫలములందును ఆసక్తి లేకయుండి, ' దేహమే నేను ' అను మొదలగు నహంకారము లేక, దృష్టా దృష్ట విషయములకు అతీతు డైనవాడు, లౌకికకర్మగాని, వైదికకర్మగాని యధావిధిగా లోకుల దృష్టిలో చేయుచున్నప్పటికీ తన దృష్టిలో -పరమార్ధ దృష్టిలో ఏ పనియును చేయనివాడే. ఆత్మ జ్ఞానము కలిగియుండుటచేత అన్ని విధముల విక్రియములు లేనివాడై, ఆత్మజ్ఞానమునందే నిలకడ కలిగియున్నందున యట్టి ధీరుడు ఏ కర్మయును, ఏ కొంచెమైనను చేయనివాడే, అకర్తయే. దేనియందును ఆశ లేనివాడై, దేహమును, ఇంద్రియములను, మనస్సును తన స్వాధీనములో నుంచుకొనినవాడు అత్యంత వైరాగ్యము వలన భోగములను వదలివేసి ప్రారబ్దవశమున శరీరమును పోషించుకొనుటకు మాత్రము అవసరమైన, మనోవాక్కాయములకు సంబంధించిన కర్మ తానే కర్తను అనుధ్యాస లేక చేయువాడు,' నేను ఈ పనికి కర్తనుకాను ' అను అభిప్రాయము గలిగియుండుటచేత ఆ కర్మ ఫలము అగు సంసారము తనని అంటదు. స్వప్రయత్నము లేకుండగనే, తాను కోరకనే భిక్షాటనము వలన సంప్రాప్తమైనదే చాలునని

www.akshamala.org

సంతుష్టిపొందువాడును, శీతోష్ణములు మొదలగు ద్వంద్వములచేత వ్యాకులత చెందని మనస్సు గలవాడై, సమస్త ప్రాణులయెడల వైరములేనివాడును, జీవించియుండుటకొఱకైన లభాలాభములవలన వికారమును పొందనివాడు, భిక్షాటనము మొదలగు కర్మలను చేసినను అకర్తయే. అందుచేత ఆ కర్మలు అతనిని బంధించవు. కర్మఫలమందు ఆసక్తిలేనివాడు, అధ్యాస లేనివాడు నిరికల్పాత్మతత్వమునందు నిలకడగల మనస్సు గలవాడు ప్రారబ్ధవశమున ప్రవృత్తి రూపమైన దానిని చేయుచున్నను, లేక భగవంతుడైన శ్రీ మహావిష్ణువుని ప్రీతి కొఱకు యజ్ఞము మొదలగు కర్మలు చేసినను, అట్టికర్మలు ఫలమునివ్వక సమూలముగ నశించిపోవును. అందుచేత ఆ కర్మలు అట్టివానిని బంధించవు. అట్టివాడు అకర్త.

18. "బ్రహ్మణ్యాధాయ కర్మాణి సంగం త్యక్త్వా కరోతియః ।లిప్యతేన సపాపేన పద్మపత్రమివాంభసా ॥" ( శ్రీమద్భగవద్గీత - 5 -10)పైశ్లోకమునకు వ్యాఖ్యానము : - " ఫలాసంగం పరిత్యజ్య సమర్ప్య పరమేశ్వరే । కర్మాణి వైదికాన్యజ్ఞో లౌకికాన్ కరోతి యః । పాపపుణ్యాత్మికేనాసౌ కర్మణా నైవలిప్యతే । యథోపరి ప్రక్షిప్తేన పద్మ పత్రం న చాంభసా । లిప్యతే, తద్వదీశేపి కర్మార్పిత మలేపకం । ప్రత్యుతేశ ప్రసాదేన ధీసుద్ధిశ్చాస్య జాయతే ॥" (గీతాభావ ప్రకాశము- 5 - 82 to 85) (కర్మయొక్క ఫలము నాందాసక్తి వదిలి తాను చేసిన యజ్ఞము మొదలగు వైదిక కర్మలను, లౌకిక కర్మలనుపరమేశ్వరునకు - భగవంతునికి- అర్పించిన యడల ఆ కర్మలు తనను అంటవు. తామరాకుపైన నీరు పడినను ఆ నీరు ఆ ఆకును అంటదు - అందుచేత అట్టివాడు అట్టికర్మలఫలము ననుభవించడు. అందుచేత అతను అకర్త. అట్లు ఆ కర్మలను భగవంతునికి అర్పించినందువలన భగవంతుని దయ వలన అతనికి చిత్త శుద్ధి కలుగును).

19. "యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేంద్రియః । సర్వ భూతాత్మ భూతాత్మా కుర్వన్నపి నలిప్యతే । నైవ కించిత్ కరోమీతి యుక్తో మన్యేత తత్వవిత్ । పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్ అశ్నన్ గచ్ఛన్ స్వపన్ శ్వసన్ । ప్రలపన్ విసృజన్ గృహ్ణన్ ఉన్మిషన్ నిమిషన్నపి । ఇంద్రియాణీంద్రియార్థేషు వర్తంత ఇతి ధారయన్ ॥ " ( శ్రీమద్భగవద్గీత - 5 - 6 to 8 ). పైశ్లోకమునకు వ్యాఖ్యానము : - "యస్యాత్మా సర్వ భూతానామాత్మ భూతస్సరోద్వశః । అఖండాద్వైత నిష్ఠస్సన్ త్యక్త భేద మతిః పుమాన్ ।సర్వ భూత ఆత్మ భూతశ్చాత్మా యస్యేతి విగ్రహే । జడా జడాత్మకం విశ్వం ప్రశ్యన్నాత్మమయం మునిః । ఉభయత్రాప్య ఖండార్థ బోధ సిధిరితీరితా । ఈ దృశః తత్వదృక్కుర్వన్నపి లోక దృశా క్రియాః । తాభిర్న లిప్యతే యస్మాత్ స్వ దృష్ట్యా తదభావతః । ధీశుద్ధ్యా యుక్త ఏ వాదౌ భూత్వా తత్వ విదేవనః । క్రియమాణాను చేష్టాను నకరోమీతి మన్యతే । జ్ఞాన కర్మేంద్రియైః కర్మ దశభిః తద్యథా యథం । కుర్వన్న కుర్వతా బుద్ధ్యాపశ్యత్యాత్మనమ క్రియం । శ్వసన్ ప్రాణైః స్వపన్నంతః కరణేన మునిస్తథా । ఉన్మిషన్నిమిషన్నేవం నాగకూర్మాది పంచకైః । ఏతాని పృస్వ విషయే వర్తంతే నత్వహం త్వితి । ధారయన్సర్వ వ్యాపారే ష్వాత్మాన మక్రియం విదన్ । కుర్వన్నలిప్యతే చాతోయుక్త మేవేరితం వచః ॥ ---(గీతాభావప్రకాశము 5 - 73 to 81) ( ఏ కర్మ చేసినను దాని ఫలమునాశించక, దానిని భగవదర్పణము చేయుట యోగము. రజో గుణము, తమోగుణము - వీటి దోషములు అంటకుండునట్టి కేవల సత్వగుణము కలిగియుండుటవలన శుద్ధమైన మనస్సు కలిగి, పైన చెప్పబడిన యోగము నవలంభించి, శరీరమును ఇంద్రియములను జయించి తనవశములో నుంచుకొనినవాడు - అనగా వాగ్దండము, మనోదండము, కాయ దండము అను త్రివిధ దండములు ధరించినవాడు త్రిదండి.సర్వభూతముల ఆత్మా తన ఆత్మేయని, లేక, జడములు అజడములతో నిండియున్న ఈ ప్రపంచమంతయు ఆత్మ మయమని తలచువాడు. ఇట్లు పరమాత్మ తత్వమును తెలుసుకొనినవాడు లోక దృష్టిలో కర్మలు చేయుచున్నను, అతని దృష్టిలో - పరమాత్మ దృష్టిలో - కర్మలు చేయని వాడే యగుటవలన ఆ కర్మఫలము అతనిని అంటదు. చిత్త శుద్ధి కలిగిన మీదట

www.akshamala.org

భగవత్తత్త్వము తెలిసిన వాడు తాను చేయుచున్న పనులయందు ' నేను ఈ పనులను చేయుట లేదు ' అని తలచును. జ్ఞానేంద్రియములు, కర్మేంద్రియములు అయిన పదింటిచేత వాటి వాటి పనులను చేయుచున్నాను " అని అనుకొనును. తనను అక్రియుని వలె ఏ పనియు చేయనట్లే చూచును. ప్రాణవాయువుతో ఊపిరి తీయుచున్నను, అంతఃకరణముతో నిద్ర పోవుచున్నను, ఉప ప్రాణములచేత కన్నులు తెఱచి ఉన్నను, మూసి ఉన్నను, కండ్లతో చూచు చున్నను, చెవులతో వినుచున్నను, శరీరముతో తాకుచున్నను, ముక్కుతో వాసన చూచుచున్నను, నోటితో తినుచున్నను, కాళ్ళతో నడచుచున్నను, నిద్రించుచున్నను, నోటితో మాట్లాడుచున్నను, అపానముచే విడిచిపెట్టు చున్నను, చేతులతో తీసుకొనుచున్నను - అనగా ఇంద్రియములు వాటి వాటి పనులను చేయుచున్నవే, వాటి వాటి విషయములందు వర్తించుచున్నవేకాని, ఆత్మను అయిన నేను ఏమియు చేయుట లేదు. నేను అక్రియుడను అనుకొనును - అట్టివాడు అకర్త ).

20. "సర్వకర్మాణి మనసా సన్న్యస్యాస్తే సుఖం వశీ I నవద్వారపురే దేహీ నైవ కుర్వన్న కారయన్ II"

(శ్రీమద్భగవద్గీత -5 - 12 ). పై శ్లోకమునకు వ్యాఖ్యానము : - " దేహభిన్నాత్మ తత్త్వదృక్ I నవద్వారవిశిష్టే (అ)స్మిన్ దేహే తిష్టత్యసౌ పురే I పరగేహ ప్రవాసీవ నిర్మమో నిరహంకృతిః I దేహమాత్రాత్మ దర్శీతు దేహాధి కరణం నరః I స్వస్యాధికరణం మత్వా గృహే భూమే తథాసనే I అహమాసే (అ)భి మానీతి నత్వాసే దేహ ఇత్యపి I సంఘాత వ్యతిరిక్తాత్మ దర్శిన స్తూప పద్యతే I దేహ ఆస ఇతి జ్ఞానం విద్యయా భ్రాంతి బాధనాత్ I" (దేహము కన్న ఆత్మ వేరైనది అని ఆత్మ తత్త్వమును తెలిసుకొనినవాడు నవద్వారములుకల పురము వలె నున్న ఈ శరీరమందు, ఇతరుల గృహమందున్న పైవాడు వలె -ప్రవాశి వలె - మమకారము, అహంకారము లేనివాడుగ నుండును. ఇట్టివాడు ఏ కర్మ చేసినను అకర్తయే. దేహమే ఆత్మయని తలచువాడు "నేను నా ఇంటిలో భూమిమీద ఆసనము కల్పించుకొని దానిమీదనే ఉన్నాను " అను అభిమానము - అహంకార మమకారములు గలవాడై యుండును.

104. <u>అకర్మ</u> :

1. కర్మాకరణం ( కర్మ చేయకుండుట).

2. కర్మ విహితం, అకర్మ తద్విపరీతం, నిషిద్ధం. (కర్మ అనగా శాస్త్రములో విధింపబడినది; అకర్మయనగా దానికి విపరీతమైనది, శాస్త్రములో చేయకూడదని నిషేదించబడినది).

3. న అకర్మనామ తదక్రియా తూష్ణం ఆసనం యథాలోక ప్రసిద్ధః (అకర్మయనగా లోకములో ప్రసిద్ధిగానున్నట్లు - అందఱూ సామాన్యముగా అర్ధము చేసుకొనినట్లు - ఏ పనియు చేరక ఊరుకుండుట కాదు).

4. కర్మాభావం కర్తృ తంత్రత్వాత్ ప్రవృత్తి నివృత్త్యో ః (నేను కర్తను అను అభిమానముతో కర్మలయందు ప్రవృత్తి లేకుండుటవలన కర్మ లేకపోవుట అకర్మ యనబడును).

5. " అకర్మశబ్దేన అత్ర కర్మేతర త్ప్రస్తుత మాత్మజ్ఞానముచ్యతే " ( శ్రీ రామానుజః) (అకర్మయనగా కర్మ కానిది, ఇచ్చట - ఈ సందర్భములో అకర్మ యనగా ఆత్మజ్ఞానమని చెప్పబడుచున్నది).

6. "దేహేంద్రియాదివ్యాపారః కర్మా కర్మ విపర్యయః " (గీతాభావ ప్రకాశము - 4 - 10 ). ( దేహము, ఇంద్రియములు, మనస్సు మొదలగునవి చేయు వ్యాపారము - పని - కర్మ; అనగా, మనోవాక్కాయముల చేత చేయు పని కర్మ. దానికి విపరీతమైనది అకర్మ).

7. "తూష్ణీభావం " (పని చేయక ఊరకయుండుట - సోమరి యొక్క స్థితి).

8."కర్తృత్వ భోక్తృత్వాద్యహంకారతయా బంధాదిరూపం జన్మాది కారణం కర్మ, నిత్య నైమిత్తక యాగవ్రత తపోదానాదిషు ఫలాభిసంధానం యత్, తత్ అకర్మ " (నిరాలంబోపనిషత్).

www.akshamala.org

(కర్త కానిది, భోక్త కానిది, యగు నాత్మయందు కర్తృత్వమును అరోపించి చేయునది కర్మ. ఇది జన్మము మొదలగునవి కలుగుటకు కారణము. నిత్య నైమిత్తిక కర్మలగు యాగము, తపస్సు, దానము, వ్రతము, మొదలగువాని వలన ఫలము కోరక చేయుట అకర్మ).

9. బ్రహ్మవిదాం లోకసంగ్రహార్థం క్రియమాణమపి కర్మన భవతి, అభిమానాభావే నానదికారిత్వాత్. (బ్రహ్మజ్ఞానులు లోకసంగ్రహార్థము నిమిత్తము - లోకమునకు శుభము కలుగచేయుటకు - చేయునది కర్మకాదు, ఆ కర్మలు చేయుటలో అభిమానములేకపోవుటచేత).

10. "యావజ్జీవం కర్మకురు" ఇత్యపి పురుషే విదుషి నకర్మలేపాయ భవతి, విద్యాసామర్థ్యాత్. ( 'జీవించియున్నంతకాలము కర్మ చేయవలయును' అని శ్రుతులలో చెప్పబడినది. విద్వాంసుల విషయములో - బ్రహ్మజ్ఞానుల విషయములో - కర్మ బంధము కొఱకు కాదు, వారు భగవత్ జ్ఞానులు కనుక).

11. జనకాదీనాంతు అహమభిమానాభావేన తత్కృత కర్మణః అకర్మతయా తదాచార దర్శనస్య దౌర్బల్యం. (జనక మహారాజు మొదలగు కర్మయోగులు ' నేను కర్మచేయుచున్నాను ' అను అభిమానము లేకపోవుటచేత వారు చేసినకర్మలు అకర్మలే. అందుచేత వారు చేసిన కర్మలు ఫలమునీయక దుర్బలమైయుండును).

12. "నహి కశ్చిత్ క్షణమపి జాతు తిష్టత్య కర్మకృత్ I కార్యతేహ్యవశః కర్మ సర్వః ప్రకృతిజైర్గుణైః II నియతంకురు కర్మత్వం; కర్మజ్యాయోహ్యకర్మణః II " (శ్రీమద్భగవద్గీత - 3 -5, 8). (ఒక క్షణమైనను కర్మ చేయక ఎవరును ఉండలేరు - ఏపనిచేసినను కర్మయే. వారి వారి స్వభావమువలన - ప్రకృతివలన కలిగిన గుణములవలన - అనగా, సత్వరజస్తమోగుణములు గాని, రాగము, ద్వేషము మొదలగు వాటి వలనకాని - కర్మ చేయుచుండును. స్వతంత్రుడుకాక అట్టి గుణముల స్వాధీనములోనుండి కర్మలు చేయును. శాస్త్రములలో ఈ కర్మ చేయవలసినది అని ఏవి చెప్పబడినవో అట్టి కర్మలు చేయుము. ఏ కర్మయు చేయక సోమరిగా ఊరకుండుట కన్న విహితకర్మ చేయుట శ్రేష్టము).

13. "శరీర యాత్రాపి చన సిద్ధ్యేదకర్మణః I " (శ్రీమద్భగవద్గీత - 3 - 9). (ఏ పనియు చేయకయుండుట చేత జీవితము గడవదు.

14. "అశుద్ధ బుద్ధేః కర్మైవా కర్మణా దధికం యతః I న సిద్ధ్యేన్మనసః శుద్ధిః కర్మాభావేన కేవలం Iకింతు స్వధర్మశూన్యస్య దేవష్థితి రసీహతే Iనైన సిద్ధ్యేత్ ప్రకర్షేణ తతః కర్మ సమాచర II " (గీతాభావప్రకాశము - 3 - 62,64) (చిత్తశుద్ధి లేనివానికి కర్మ చేయక యుండుటకన్న కర్మ చేయుటయే మేలు. ఎందుచేతననగా - కేవలము ఏకర్మను చేయకయుండుట వలననే చిత్త శుద్ధి కలుగదు. అంతే కాక కర్మ చేయకయుండుట వలన, స్వధర్మము చేయకపోవుట వలన, తాను చేయవలసినది చేయకపోవుటవలన, తనకుల ధర్మము చేయకపోవుటవలన శరీరయాత్ర కూడ జరగదు - జీవము గడవదు).

15. "కర్మణ్యకర్మయః పశ్యేదకర్మణి చ కర్మయః I సబుద్ధిమాన్ మనుష్యేషు, సయుక్తః కృత్స్న కర్మకృత్ II" (శ్రీమద్భగవద్గీత - 4 - 18) " దేహేంద్రియాది వ్యాపారే నిషిద్ధే విహితే తథా I కర్మణి అహం కరోమీతి ధర్మాధ్యాసే ప్రకల్పితే Iస్వాత్మన్యసంగ చిద్రూపే నిరీహే నిష్క్రియే (అ)మలేI పశ్యత్య కర్మయో వస్తుదృష్ట్యా సమ్యగ్వివేకతః I యథానౌస్థేవ తీ రవృక్షేష్వ విచలేష్వపి I కల్పితం చలనం తద్వ దక్రియే కర్మ కల్పితః I అకర్త్రాత్మ విచారేణ కర్మాభావ,ం చ వస్తుతః క్షీరస్థవృక్షేష్వివ యః పశ్యత్యాత్మస్వరూపవిత్ I తథా మాయా వికారేషు సదా దేహేంద్రియాదిషు I స్వవ్యాపారేషు తచ్చూన్యస్తూష్ణీమాసే సుఖంత్వితి I ఆరోపి తాభిమానేన వ్యాపారో పరమాభిధే I గచ్ఛత్స్వ గమనం యద్వత్కల్పితం నృషు దూరగైః I తథా దేహేంద్రియా దీనాంస వ్యాపార విచారణాత్ I యశ్చ కర్మనివృత్తాఖ్యం వ్యాపారం పరిపశ్యతి I ఉదాసీన దశాయా మప్యహ మాసే నతాదృశః I ఏవం రూపో (అ) విమానోస్తి కర్మయశ్చేతిపశ్యతి I ఏవం భూతస్స ఆత్మజ్ఞో

www.akshamala.org

బుద్ధి మత్వాది భిర్గుణైః । స్తూయతే వాసు దేవేన సమ్యగ్దర్శితయా మునిః ॥ " (గీతాభావప్రకాశము - 4 - 110 to 119) (దేహము, ఇంద్రియములు యొక్క వ్యాపారములకు సంబంధించిన కర్మలు - శాస్త్రములో ఇవి చేయవలసినవి యని విధించబడినవైనను, ఇవి చేయకూడదు అని నిషేధించబడిన వైనను, వాటియందు నేను ఈ కర్మలను చేయు చున్నాను అని అనంగ చిద్రూపుడు, నిష్క్రియుడు, అమలుడు అయిన స్వాత్మయందు ఆరోపించుకొనును, అప్పుడు అట్టి కర్మయందు అకర్మ అకర్మ యనియే భావము కలిగియుండును. పడవ నడుచు చుండగా ఆ పడవలోనున్న వానికి ఒడ్డున నున్న చెట్లు కదలక పోయినను నీటిలో కదలినట్లు కనబడును. కాని వాస్తవముగా కదలక యున్నవని తెలుసుకొనును. ఇదియేకర్మ అకర్మగా భావించుట, సమ్యకో జ్ఞానముచే కర్మను అకర్మగా చూచుట. (మాయా వికారములగు దేహము, ఇంద్రియములు మొదలగునవి పనులు చేయుచున్నను, నేను ఏ పనియుచేయలేదు అని అనుకొనును. అట్టి అకర్మయందు దేహేంద్రియాదుల కర్మ యున్నట్లు చూచుట అకర్మయందు కర్మను చూచుట. దూరముగా పోవుచున్న రైలుబండిని చూచిన కదలుచున్నట్లు అగపడదు. అట్టి అకర్మయందు అది నిజముగ కదులుచున్నదను జ్ఞానము కలిగియుండుట అకర్మయందు కర్మను చూచుట. ఇట్టివాడు పరమార్ధదర్శి - ఆత్మ తత్వమును తెలిసినవాడు).

16. కర్మను అనాసక్తముగా నాచరించుట చేత చిత్త శుద్ధి వలన కలుగు నైష్కర్మ్య ఆత్మస్థితి శరీరముచే కర్మ చేయుచున్నను మనస్సునందు కర్తృత్వభావము - " ఈ పని నేను చేయుచున్నాను " అను భావము - కాని, ఆ కర్మయందాసక్తికాని, దానివలన కలుగు ఫలమందు కోరిక గాని, లేనియెడల అదియే అకర్మ.

17. "తూష్ణీం ఆసనం"(ఊరకనే కూర్చుని యుండుట)(చూడుము - 7; ' అకర్మ కరణం ')

105. <u>అకర్మ కరణం</u> :

1. "కర్మణి క్రియమాణే సతి అకర్మయః పశ్యేత్ " విష్ణోరేవ కర్మ నాహం చిత్ప్రతిబింబః కించిత్కరోమి " ఇతి తదకర్మ కరణం - తదధీనః కరోమి ఇత్యపి సూచయతి " (ఆనంద తీర్థః) (ఇది భగవంతుడైన విష్ణుని కర్మ; ఆచిద్రూపుడైన పరమాత్మయొక్క - ప్రతిబింబము నేను. నేను ఏ కర్మయు చేయుట లేదు - అనుకొని చేయుట అకర్మ కరణము - అనగా, భగవంతుని ఆధీనములోనుండి చేయుచున్నాను అని సూచింపబడినది).(కర్మ చేయుచున్నను అది కర్మ కాదు అని చూచుట, దానిని అకర్మగా చూచుట).

2. కర్మణి క్రియా మాణే ఏవ ఆత్మజ్ఞానం యః పశ్యేత్, అకర్మణి చ ఆత్మజ్ఞానం యః పశ్యతి అకర్మణి చ ఆత్మజ్ఞానే వర్తమానే ఏవయః కర్మపశ్యేత్ - అత్ర అకర్మ శబ్దేన కర్మే తరత్ప్రస్తుత మాత్మజ్ఞానం ఉచ్యతే. క్రియమాణ మేవ కర్మ ఆత్మయాధాత్మ్యాను సంధానేన జ్ఞానాకారం యః పశ్యేత్ - తస్యజ్ఞానం కర్మయోగాంతర్గత తయా కర్మాకర్మ యః పశ్యేత్ ఇతి యుక్తం భవతి. (కర్మ చేయుచున్నను ఆత్మజ్ఞానం కలిగియుండుట - కర్మ గాని దాని యందు - అకర్మయందు - ఆత్మజ్ఞానమును పొందుచున్నప్పుడు అది కర్మగా చూచుట. ఈ సందర్భములో అకర్మయనగా కర్మ కానిది ఆత్మజ్ఞానము అని చెప్పబడుచున్నది. కర్మ చేయుచున్నను ఆత్మ యాధాత్మ్యను సంధానమువలన అది జ్ఞానాకారము గానే చూచుట. ఆజ్ఞానము కర్మయోగములో అంతర్గత మగుటవలన అది అకర్మ అనియే భావింపబడును).

3. " కర్తృత్వ భోక్తృత్వాద్యహంకారతయా బంధాదిరూపం జన్మాదికారణం కర్మ నిత్య నైమిత్తిక యాగ వ్రత తపోదానాదిషు ఫలాభిసంధానం యత్ తత్ అకర్మ ". ( నిరాలం బోపనిషత్ ) (కర్త కాని ఆత్మయందు కర్తృత్వమును, భోక్తకాని ఆత్మయందు భోక్తృత్వమును ఆరోపింపచేయునది యగు కర్మ జన్మాదులగు బంధములకు కారణమని తెలిసి నిత్యకర్మలను, నైమిత్తిక కర్మలను యాగ వ్రత తపోదానాదు లను చేయుచున్నను ఆ కర్మల ఫలమందు సంగము లేనపుడు ఫలాభిసంధి లేనిది యగు నాకర్మ అకర్మయే యగును). (చూడుము : - ' అకర్మ ')

www.akshamala.org

106. **అకర్మకృత్** : సర్వకర్మసన్యాసీత్యర్థః (ఏకర్మ చేయక ఉండువాడు) - "నహికశ్చిత్ క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్ " కార్యతేహ్యవశః కర్మ సర్వః ప్రకృతిజైర్గుణైః ||" (చూడుము - ' అకర్మ-12 ').

107. **అకలంకం** :

1. నిష్కలంకం ( కలంకము లేనిది, కపటమెఱుగనిది )

2. దోషరహితం (దోషములేనిది).

108. **అకలః** :

1.నవిద్యతే ప్రాణాదికలాః యస్మిన్ ఇత్యకలః. "స ఏకో (అ) అకలో(అ)మృతః " ఇతి శ్రుతిః (కఠోపనిషత్) (ప్రాణము మొదలగు కళలు లేనిది - 'భగవంతుడు ఒక్కడే, కళలు లేనివాడు, అమృతుడు - అని శ్రుతి చెప్పుచున్నది.

2. యస్యకలాః అవయవాః నసంతి సోయం అకలః - (కళలు అనగా అవయవములు అవి లేనిది, నిష్కలము, నిరవయవము).

3. నాస్తికలా అవయవో యస్యసః. ( కళలు, లేక అవయవములు లేనివాడు).

109. **అకల్పన** :

1. కల్పనా నివృత్తి ; ముక్తిః ఇత్యర్థః కల్పనం జ్ఞానైకాకారిషు ఆత్మసు దేవమనుష్యాదికల్పనం, తదభావం ముక్తిః, ఉపాసనానుష్ఠాన దేవాది భేదనివృత్తి పూర్వక ముక్తిః ఇత్యర్థః. (కల్పన అనగా జ్ఞానము ఒక్కటే ఆకారముగా గల ఆత్మయందు దేవుడని మనిషియని మొదలుగా కల్పించుట, అది లేకపోపిట అకల్పన - అనగా ముక్తి).

2. కల్పన లేకపోవుట - అనగా ముక్తి.

110. **అకల్మషము** :

1. ధర్మాధర్మాదివర్జితం ( శ్రీ శంకరః). (ధర్మాధర్మములు - పాప పుణ్యములు - లేనిది. దోషరహితము )

2. శరత్కాలమున సరస్సు అకల్మషము అగునట్లు కల్మషము లేనిది.

111. **అకల్యుడు** :

1. అసమర్థః (సమర్థత లేనివాడు).

2. కలాసు సాధుః కల్యః. (కళలయందు సామర్థ్యము కలవాడు సాధువు. అది కాని వాడు అకల్యుడు).

112. **అకస్మాత్** :

1. న కస్మాత్ కించిత్ కారణాధీనత్వం యత్ర; (ఏదైనా ఒక కారణము వల్ల కాక జరుగునది).

2. అతర్కితోపనతః ఇత్యర్థః (తర్కించకుండా ప్రాప్తించునది).

113. **అకాకః** : కంచ అకంచ కాకే, సుఖదుఃఖే, తేనవిద్యతే యస్య సః అకాకః, ఆప్తకామః ఇత్యర్థః (కం = సుఖము; అకం = దుఃఖము, ఈ రెండునూ కలిసి కాకే అనగా సుఖ దుఃఖములు; ఇవి లేనివాడు. అకాకః. పొందబడిన కోరికలు కలవాడు, లేక పొందవలసిన కోరికలు లేనివాడు).

114. **అకామః** :

1. నిత్యపరిపూర్ణత్వాత్ నిష్కామః. (ఎల్లపుడు పరిపూర్ణుడగుటవలన - అనగా - అన్నివిషయములు పూర్తిగా నిండియుండడము వలన కామము - కోరిక లేనివాడు).

2. ఫలాంతర కామనా రహితః. (వేరు విధమైన ఫలాపేక్ష లేనివాడు). (కామ్యంతే ఇతి కామాః, విషయాః - కోరబడునవి కామములు- అనగా, విషయములు)

115. **అకామహతః** :

www.akshamala.org

1. సమస్త సంసారిక భోగానుపహతః, అతో ముక్తః ఉచ్యతే. సంసార సంబంధమైన సమస్త భోగములచేత కట్టబడనివాడు, వాటియందాసక్తి లేనివాడు - వాటివల్ల కలుగు బాధలు లేనివాడు - అందుచేత ముక్తుడు).

2. మనుష్య విషయ భోగ కామానభి భూతః. (మనుష్యులకు విషయములైన శబ్దాదులవలన కలుగు భోగములందుగల కోరికలేనివాడు)

3. నివృత్తా విద్యత్వాత్ సమస్త సాంసారిక భోగానుపహతః. (అవిద్య వదలిపోవుటవలన సంసారమునకు సంబంధించిన సమస్తమైన భోగములకు లొంగనివాడు).

116. <u>అకామ్యకర్మ</u> :

1. చతుర్థాశ్రమ విహితాని శమాదీని అకామ్యాని, ఫలా శ్రవణాత్. (సన్యాసాశ్రమమునకు విధించి బడినవి - శమము మొదలగునవి - కనుక అవి అకామ్యకర్మలు, ఫలము కోరక చేయునవి అకామ్య కర్మలు).

117. <u>అకాయః</u> :

1. అశరీరః, లింగశరీరవర్జితః ఇత్యర్థః లింగ శూన్యః. (శరీరములేనివాడు; లింగ శరీరము లేనివాడు).

2. 'సర్వశరీరకమపి కర్మశరీరరహితః" (వేదాంతదేశికః) (అందటి శరీరములు- అన్ని శరీరములు - తానే తనవే అయినప్పటికీ కర్మ మూలముగా కలిగిన హేయ శరీరము లేనివాడు) ( "సర్వ శరీరకమపి కర్మ కృత హేయ శరీరరహితః) - (శ్రీకూరనారాయణః)

3. మన్మథః = మన్మథుడు. (శివుని మూడవ కంటినుండి వచ్చిన అగ్నిచే భస్మమైపోవుటచే శరీరము లేనివాడు. అశరీరుడు - "తావత్స వహ్నిర్భవనేత్రజన్మా భస్మావశేషం మదనం చకార " - (కాళిదాసు - కుమారసంభవం). శివుని నేత్రాగ్ని మన్మథుని శరీరమును బూడిదయే మిగిలినట్లు చేసెను).

4. వ్యష్టి సమష్ట్యాత్మక కారణలింగశరీరాపవాదాధికరణత్వేన అకాయః - (వ్యష్టి, కారణ, సూక్ష్మ శరీరములు, సమష్టికారణ సూక్ష్మ శరీరములు - వీటినన్నింటినీ అధికరించి - అధిష్టించి - ఉండువాడు అగుటవలన తాను శరీరము లేనివాడు).

118. <u>అకారః</u> :

1. 'అ' అని అక్షరము - వర్ణములలో మొదటిది.

2. " 'అ' ఇతి బ్రహ్మ " ఇతి; " కారో వై సర్వవాక్ " ఇతిశ్రుతిసిద్ధః సర్వ వర్ణానాం ప్రకృతిః అకారః". (శ్రీరామానుజః). ('అ' అనగా బ్రహ్మ అనినీ, " అకారమే సమస్తవాచకము " అనినీ శ్రుతి చెప్పుచున్నది. అన్నివర్ణములకు - అక్షరములకు ప్రకృతి - మొదట చేయబడినది, మూలము అకారమే. దాని తాలూకు వికారములే - మార్పులే - మిగిలిన అక్షరములన్నియు సృష్టిక్రమములో భగవంతుడు మొదట సృష్టించినది ప్రకృతి - "ప్రథమం కృతం ఇతి ప్రకృతిః" - ప్రకృతియే భగవంతుని చైతన్య శక్తితోకలిసి సృష్టిలోని సమస్తవస్తువులుగా మారినది - కుమ్మరివాని శక్తితో జడమైన మట్టి కుండ, మూకుడు మొదలగు వస్తువులుగా మారినట్లు).

3. "అక్షరాణా మకారోస్మి " (శ్రీమద్భగవద్గీత 10 -33). (అక్షరములలో 'అ' కారము నేనే ' అని ' శ్రీమద్భగవద్గీతలో శ్రీకృష్ణభగవానుడు చెప్పియుండెను. అక్షరములన్నింటిలోను మొట్ట మొదటి అక్షరమైన 'అ' కారము భగవంతుడే అనినీ, అక్షరములన్నింటిలోను, - ప్రతి అక్షరములోను ఉన్న 'అ' కారము - అకారాంశ - భగవంతుడే అనినీ అర్థము). (సృష్టిలోని అన్ని వస్తువులలోను భగవదంశ ఉన్నటులే 'అ' అను అక్షరము పరబ్రహ్మ కనుక మిగిలిన అక్షరములన్నింటి లోనూ 'అ' కారము యొక్క అంశ ఉన్నది. వస్తువులు ఎన్ని రూపములుగా మారినను అవి పరబ్రహ్మస్వరూపములే అయినట్లు, 'అ' కారము మిగిలిన అక్షరములుగా మారినది. అవన్నియు అకారము యొక్క మార్పులే. ఇట్లు అక్షరములన్నింటిలోను భగవచ్ఛక్తి

www.akshamala.org

యుండుటవలననే ఈ అక్షరములతో కూడిన మంత్రములు శక్తివంతములైనవి). "ఆక్షాంతవర్ణం " (అకారము మొదలు క్ష కారము వరకు గల అన్ని అక్షరరూపము తానే అయినవాడు) అనిన్నీ, " ఆక్షాంత వర్ణాశ్రయం " (అకారము మొదలు క్షకారాము అంతము గా గల అన్ని అక్షరములను ఆశ్రయించి యున్నవాడు) అనిన్నీ శ్రీరామ కర్ణామృతంలో చెప్పబడినవి).

4. ప్రత్యగాత్మ

5. కియా రహితః - కరోతీతి కారః. (పనిచేయువాడు క్రియచేయువాడు - చిత్రకారుడువలే - క్రియ లేనివాడు - పనిచేయనివాడు క్రియారహితుడు). (చూడుము - ' అ ')

119. <u>అకారణం</u> :

1. కారణ రహితం . (కారణములేనిది. కారణమనగా జన్మ - జన్మలేనివాడు - అజుడు. ప్రపంచములోని సమస్త వస్తువులకు తాను కారణమైనప్పటికీ తాను కారణములేనివాడు - జన్మ లేనివాడు)

2. కారణేన వినా కార్యం నాస్తి । - కారణవస్తువులేనిదే కార్య వస్తువు ఉండదు. ఈ ప్రపంచకములో నున్న వస్తువులన్నింటిలోను ప్రతి వస్తువు ఏదో ఇంకొకవస్తువునుండి పుట్టినదే. పుట్టినవి కార్యములు అవి ఎందు లో నుండి పుట్టినవో అవి వాటికి కారణవస్తువులు - అందుచేత కారణములేనిదే కార్యము పుట్టదు - కాని భగవంతునికి కారణములేదు - అతను ఏవస్తువులోనుండి పుట్టలేదు. " అస్య జన్మ నవిద్యతే") అందుచేత బ్రహ్మ అకారణం).

120. <u>అకార్యం</u> :

1. అన్యాయం ; అసత్కార్యం. (న్యాయము ప్రకారము చేయకూడని పని, నిషేధింపబడిన కార్యము.సత్కార్యము కానిది; మంచిపని కానిది).

2. కార్యము కానిది, అనగా కారణము లేనిది. కారణమనగా జన్మ. జన్మ లేనివాడు కారణము లేనివాడు - భగవంతుడొక్కడే. ప్రపంచము లోని వస్తువులన్నియు కార్యములు - ఏదో ఒక కారణవస్తువునుండి పుట్టినవి. అందుచేత ఇవన్నియు కలిసి అయిన ప్రపంచమునకు కారణమైనవాడు భగవంతుడు, కాని తనకు ఏ కారణ వస్తువు లేనివాడు, అందుచేత కార్య వస్తువుకాని వాడు. అందుచేత అకార్యం).

121. <u>అకార్య కరణం</u> : చేయకూడని పని చేయుట, దుష్కార్యము చేయుట.

122. <u>అకార్యకారీ</u> : శాస్త్రప్రతిషిద్ధం, కంజభక్షణాధికం, తత్కర్తుం శీలం యస్య అసౌ అకార్య కారీ. (అనుచితమగు పని చేయువాడు, తప్పు పని చేయువాడు. శాస్త్రముచే నిషేధింపబడున పని - అనగా, మాంస భక్షణము మొదలగునవి - చేయు స్వభావము కలవాడు).

123. <u>అకాలం</u> :

1. నకాలః ( తగనివేళ; కానివేళ).

2. నాస్తి ఉచితః కాలః యస్య (ఉచితమైన కాలము కానిది)

124. <u>అకాలదానం</u> :

1. అకాలే, - పుణ్యహేతుత్వేన అప్రఖ్యాతే, సంక్రాత్యాది విశేషరహితే దానం (అకాలమనగా పుణ్యకాలమని చెప్పబడనటువంటి కాలము - సంక్రాంతి మొదలగు విశేషములేనిది - అట్టి అకాలమందు చేసినదానము. రాత్రి మొదలగు వేళలయందు చేసిన దానము).

2. " అదేశకాలే యద్దానమపా త్రేభ్యశ్చ యద్దీయతే । అసత్కృత మవజ్ఞాతం తత్తామనముదాహృతం ॥ " ( శ్రీమద్భగవద్గీత -17 - 22). పుణ్యక్షేత్రములందు కాక, పుణ్యకాలమని చెప్పబడినకాలమందు కాక, తగినవానికి ఇచ్చినది కాక ఇతర విధముగ చేసిన దానము . తామస దానము.

125. <u>అకాల మృత్యువు</u> : నాస్తి ఉచితః కాలః యస్య. (ఉచితమైన కాలము లేని మృత్యువు, మరణము, అకాలమందు సంభవించు చావు, అపమృత్యువు).

126. **అకించనః** :

1. త్యక్త పరిగ్రహః ; అపరిగ్రహః (ఏమియు స్వీకరించనివాడు).

2. అనన్య ప్రయోజనః ; నివృత్తాభిమానీ. (భగవంతుడు తప్ప మఱియొక ప్రయోజనము లేనివాడు ; విషయములనుండి అభిమానమును మరలించుకొనినవాడు).

3. నాస్తి కించన యస్య సః. (కొంచెమైనను లేనివాడు ; దరిద్రుడు).

4. నవిద్యతే కించన ద్రవ్యం యస్య సః ; దరిద్రః .(కొంచెమైనను ద్రవ్యము - ధనము - లేనివాడు; దరిద్రుడు).

5. భగవతి సమర్పిత సర్వ స్వనః. ( భగవంతునియందు తన సర్వస్వమును సమర్పించినవాడు) (తనకొఱకు ఏ కొంచెమును మిగుల్చుకొనని వాడు).

6. స్వరూపాతిరిక్తం కించినపి యస్యనాస్తి సో అకించనః. (స్వరూపముకన్న - భగవంతుని కన్న- మించినదికాని, వేఱైనదికాని లేనివాడు).

7. నాస్తికించన ప్రార్థనీయం యస్య సః , నిరస్త దేహాద్యుపాధిః. (ప్రార్థనీయమగు వస్తువు ఏకొంచెమైనను లేనివాడు - దేహము మొదలగు ఉపాధి లేనటువంటివాడు).

8. భగవంతుడే తనకు చేరుటకు ఉపాయమని నమ్మినవాడూ ; ఇంకొక ఉపాయము లేదని నమ్మినవాడు.

9. భక్తః ; నిష్కామః . (భగవద్భక్తుడు ; ఏకోరికలు లేనివాడూ).

126A. **అకించన గోచరుడు** :

1. అకించనానాం గోచరః , విషయ భూతః (అకించనులకు గోచరించువాడు , విషయమగువాడు ; త్యాగశీలురకు కనబడువాడు ; సన్యాసులకు తెలియ వచ్చువాడు)

2. దీనజన సంరక్షకః. (దీనజనులను రక్షించువాడు).

127. **అకించనత** :

1. సన్యాసాంగము ; యమవిశేషః (సన్యాసములో ఒక అంగము , యమనియమములలో ఒక విధమైన యమము).

2. సర్వ ద్రవ్యమును పరిత్యజించుట.

128. **అకించనత్వం** :

1. దరిద్రతా (దరిద్రము)

2. నవిద్యతే కించన యస్య ఇత్య కించనః ; దరిద్రః ; తస్య భావః తత్వం అకించనత్వం, నిర్ధనత్వం.. (అకించనుడు అనగా ఏమియు లేనివాడూ ; దరిద్రుడు , వాని భావము దారిద్ర్యము - ఏమియు లేక యుండుట).

129. **అకించనవృత్తి** : దరిద్రము.

130. **అకించిత్ జ్ఞుడు** : ఏమియు తెలియనివాడు, పాపము చేయనివాడు.

131. **అకిల్బిషము** : పాపము లేకుండుట.

132. **అకిల్బిషులు** : పాపము లేనివారు ; పాపము చేయనివారు.

133. **అకీర్తి** : అపకీర్తి , అప్రశస్తా కీర్తిః. (ప్రశస్తముగాని కీర్తి ; చెడ్డపేరు).

134. **అకుంఠదృష్టిః** : అప్రతిహతదృష్టిః. (అడ్డులేని దృష్టి కలవాడు ; అకుంఠము అనగా మొక్కవోనిది, అప్రతిహతమైనది. ఇటువంటి దృష్టి).

135. **అకుంఠధాముడు** : అప్రచ్యుత రూపుడు. చ్యుతిలేని - అనగా ఏ విధముగానైనను జారిపోని, తగ్గిపోని - స్వరూపము గలవాడు.

136. **అకుంఠధిష్ణం** : వైకుంఠలోకము.

137. **అకుంఠబోధ** : నకుంఠః అకుంఠః బోధః చిచ్ఛక్తిః యస్యతత్. (అడ్డులేని - అప్రతిహతమైన

చిచ్ఛక్తి గలవాడు , చైతన్యము కలవాడు, జ్ఞానము కలవాడు).

138. **<u>అకుంఠలోకం</u>** : కాలాధిభిః అకుంఠః లోకం, వైకుంఠం. (కాలము మొదలైనవాటిచే అడ్డులేని లోకము , వైకుంఠము, పరమపదము ) (చూడుము: 'వైకుంఠము ' ).

139. **<u>అకుంఠవిభవః</u>** : అకుంఠః లోకత్రయే అపి ప్రతిబంధరహితః విభావః, నిత్యానందాదిరూపం ఐశ్వర్యం దుష్ట నిరాకరణ సజ్జనపాలనాది రూపసామర్థ్యం హి యస్య సః. (మూడులోకములందు ప్రతిబంధము - అడ్డు - లేని విభవము గలవాడు. విభవమనగా నిత్యానందము మొదలగు ఐశ్వర్యము, లేక, దుష్టుల సమహరించుట, సజ్జనులను పాలించుట మొదలగు సామర్థ్యము గలిగి యుండుట).

140. **<u>అకుంఠసత్వం</u>** : అప్రతిహతజ్ఞానం. (అడ్డులేని జ్ఞానము, మితిలేని జ్ఞానము, సర్వజ్ఞత్వము , అడ్డులేని సత్తాస్ఫూర్తి).

141. **<u>అకుంఠస్మృతిః</u>** : భగవత్పాదారవింద తః అన్యత్సారం నాస్తి ఇత్యేవమ్రూపా అకుంఠా అనపగతా స్మృతిః యస్య సః. (భగవంతునియొక్క పాదారవిందములుతప్ప వేఱొకటి సారమైనది - సారముకలది- లేదు అను ఎడతెగని స్మృతి కలవాడు).

142. **<u>అకుంఠితము</u>** : అప్రతిహతము ; వాడిపోనిది, అడ్డులేనిది.

143. **<u>అకుశలః</u>** : నీచః ; తమః ప్రధానః. (నీచుడు ; తమోగుణము ప్రధానముగ గలవాడు ; ఎక్కువగా కలవాడు).

144. **<u>అకుశలకర్మ</u>** : అకుశలం కర్మ ; అనిష్ట ఫలం. ( ఇష్టముకాని ఫలము నిచ్చు కర్మ ).

145. **<u>అకేతనం</u>** : అనాశ్రయం ( ఆశ్రయము లేనిది ).

146. **<u>అకోవిదాః</u>** :

1. అవిద్వాంసః ; అనిపుణాః. (విద్వాంసులుకానివారు, పండితులుకానివారు ; నిపుణులుకానివారు ; నేర్పులేనివారు ; నిషేధింపబడని సౌఖ్యమును కూడ విడిచి పెట్టువాడు) - అనిషిద్ధ సుఖస్యాపి త్యాగినః.

2. యథాబంధం నభవతి తథాకర్తుం అజ్ఞాః ; నచ అభిజ్ఞాః. (బంధము కలుగకుండా పనిచేయుట తెలియనివారు ; అభిజ్ఞులు కానివారు - అభిజ్ఞులు అనగా తెలిసినవారు,పండితులు, నేర్పరులు).

147. **<u>అక్రతుం</u>** :

1. సర్వ కర్మ బంధ శూన్యం ; అపహత పాప్మానం . (అన్ని విధములైన కర్మలవలన కలుగు బంధము లేని వాడు ; పాపములు లేనివాడు)

2. కామ్య కర్మాది రహితం (కామ్య కర్మలు మొదలగునవి లేనివాడు).

3. విషయభోగ సంకల్ప రహితం. (విషయములను అనుభవించవలెనను సంకల్పము లేనివాడు. భగవంతుడు పరమానంద రూపుడగుట వలన ఏ విధమైన సంకల్పము లేనివాడు).

4. సంకల్ప రహితం, స్త్ర్యన్న పానాదిభోగ్యజాతం సమీచీనం ఇతి సంకల్పనం జీవస్యైవ, నతు ఈశస్య, సంకల్ప హేతుభూతాంతః కరణోపాధేరభావత్. (స్త్రీ, అన్నము, పానము, భక్ష్యము, భోజ్యము, పానీయము మొదలగు భోగ్యవస్తువుల గుఱించి ఇవి నాకు కావలెను, వీటిని నేను అనుభవించవలెను అను కోరిక సంకల్పము జీవునకే గాని ఈశ్వరునకు కలుగదు.సంకల్పము కలుగుటకు కారణమైన అంతఃకరణము - సంకల్పించు మనోవృత్తి - అను ఉపాధి లేకపోవుటవలన).

5. దృష్టా దృష్ట విషయోపరతధీః, అక్రతుః, అకామో మునిః. దృష్టా దృష్ట విషయములందు ఉపరతమైన మనస్సు కలవాడు , - అనగా - వాటి చింతయే లేనివాడు. అందుచేత కోరికలు లేని ముని).

6. నిర్వికల్పః, స్వమాత్రమితి. (నిర్వికల్పుడు; ఆత్మ తత్వ మాత్రమే అయినవాడు;

ప్రకృతితోగాని, ఇతర తత్త్వములతోగాని కలియని స్థితిలో నున్నవాడు).

7. వివిధభోగసంకల్ప రహితః ఇత్యర్థః, పరమానంద రూపత్వాత్. (పరమానంద రూపుడగుటవలన ఏ విధమైన భోగములందు సంకల్పము లేనివాడు).

148. <u>అక్రియః</u> :

1. నాస్తి క్రియాః యస్య సః. (క్రియాశూన్యమైనవాడు - క్రియలు లేనివాడు)

2. నిష్కర్మా (కర్మ లేనివాడు).

3. ఆత్మనా తృణమపి కుటిలం కర్తుం అక్షమః, అసమర్థః, అనీశః, యతో అక్రియః, అలసః. (గడ్డిపోతయంత అయిన కుటిల కర్మ చేయుటకు అసమర్థుడు అలసుడు).

4. అనగ్నిసాధనాః అపి అవిద్యమానాః క్రియాః తపో దానాదికాః యస్య అసౌ అక్రియః. (అగ్నిసాధనము లేనటువంటివి అయినప్పటికీ కనబడనటువంటి క్రియలు - తపోదానాదులు గలవాడు).

5. "అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతియః I న సన్యాశీచయోగీ చ ననిరగ్నిర్న చా క్రియః II". (శ్రీమద్భగవద్గీత - 6 - 1) (కర్మఫలమును ఆశించక శాస్త్రముచే విధించబడిన కర్మచేయువాడు. ఏ కర్మను చేయనివాడు కాడు).

149. <u>అక్రోధం</u> :

1. "పరైః ఆకృష్టస్య అభిహతస్య వా ప్రాప్తస్య క్రోధస్య ఉపశమనం" (శ్రీ శంకరః). (ఇతరులచేత లాగబడినప్పటికీ, కొట్టబడినప్పటికీ దానివలన కలుగు క్రోధము లేకుండుట).

2. "పరపీడాఫల చిత్త వికార రహితత్వం" (శ్రీ రామానుజః). ఇతరులను పీడించుటచేత ఫలముగాగల చిత్తవికారము లేకుండుట).

3. క్రోధహీనతా (క్రోధము లేకుండుట).

150. <u>అక్లేద్యః</u> :

1. ఆపః నక్లేదయంతి అస్పర్శత్వాత్. (స్పర్శ లేకుండుటవలన నీళ్ళు తడిచేయుటకు శక్యము కానివాడు).

2. ఆపః అత్యంతం వేగవత్యోపి ఆర్ద్రీకరణేన విశ్లిష్టావయవం కర్తుం న శక్నువంతి. (మిక్కిలి వేగవంతమైనప్పటికీ నీళ్ళు తడపడమువలన అవయవములను విశ్లిష్టముగా చేయుటకు వీలు లేనివాడు, వలన పడనివాడు).

3. "అచ్ఛేద్యోయమ దాహ్యోయ మక్లేద్యో (అ)శోష్య ఏవచ I" (శ్రీమద్భగవద్గీత - 2 - 24) (ఆత్మని నీరు తడిపి విడిపోవునట్లు చేయలేదు) "నచైనం క్లేదయం త్యాపో నశోషయతి మారుతః" (శ్రీమద్భగవద్గీత - 2 - 23). దీనికి వ్యాఖానము : - " నచార్ద్రీ కరణేప్యాపః శక్ను వంత్యేనం " --- "ఆత్మానం నీరసం కర్తుం శక్నోతి బలవత్తరః I ప్రసిద్ధా నాశకా ఏతే ప్రభవంతి న చాత్మని I పృథివ్య బ్వహ్ని వా యూనాం నాశకత్వ ప్రసిద్ధతః I తేషా మప్యాంతరో వ్యాత్మా తం వినా తౌ మృషాత్మకాః --- సతాస్ఫూర్తి ప్రదాతాస్తి శస్త్రా దీ నామయం యతః I ప్రేరకో (అ) ంత ర్యామితయా కధమేవ మిమాన్యపి I శస్త్రాదీని ప్రకుర్యుస్తం స్వవ్యాపారైక గోచరం II" (గీతాభావప్రకాశము -2 - 292, 294, 295, 300, 301). (క్లేదము అనగా తడి చేయుట. నీరు దేనితోనైనా కలిసిన దానిని నానబెట్టి, రూపులేకుండునట్లు చేసి, దానిని తనలో లీనమైనట్లు కలిపి వేసికొనును. నీరు వస్తువులను తడిపి నాశనము చేయును అని లోకములో ప్రసిద్ధిగా ఉన్నప్పటికీ ఆత్మను అట్లు చేయలేదు. ఎందుచేతననగా, నీరు, అగ్ని, వాయువు మొదలగు భూతములను ఆత్మే నశింపచేయును. వాటిలోపల కూడా అంతరాత్మగా ఆత్మ ఉండును. ఆత్మ వాటిలో లేకపోతే అవి వ్యర్థములే, వాటిపని చేయలేనివే. వీటికి పని చేయుటకు కావలసిన సత్తాస్ఫూర్తిని కలిగించునదే ఆత్మ. వాటిలో అంతర్యామిగా నుండి వాటిని పనులలో ప్రేరేపించునదే ఆత్మ. అటువంటి ఆత్మని ఈ నీరు, గాలి, అగ్ని మొదలగునవి ఎట్లు నాశనము చేయగలవు ? ).

151. **అకృతః** :

1. కృతి హేత్వ భావాత్ అకృతః. (కృతి అనగా చేసినపని. అందుచేత అకృతః అనగా చేయబడనివాడు, కార్యము కానివాడు, కారణము అనగా జన్మ లేనివాడు. చేయబడినది అనగా సృష్టింపబడినది కార్యము. భగవంతుడు కార్యము కానివాడు, ఎందుచేత ననగా అతనికి కారణము లేదు, అతను ఏందులోనుండి పుట్టలేదు).

2. "నిత్యః ; పరమ పురుషః". (శ్రీరామానుజః) (అన్నికాలములందు ఉండువాడు ; పరమపురుషుడు)

3. కేవలమద్వయం. (తనలాంటి మఱొక వస్తువు లేనివాడు). (తనుకాక మఱొక వస్తువేదియు లేనివాడు).

4. వివిధభోగ సంకల్ప రహితః ఇత్యర్ధః ; పరమానంద స్వరూప త్వాత్. (పరమానందమైన మోక్షరూపుడగుటవలన ఏ విధమైన భోగసంకల్పము లేనివాడు).

152. **అకృతబుద్ధి**ః : అకృతా అశిక్షితా బుద్ధిః యస్య సః, స్తబ్ధ మతిః (శిక్షను పొందనటువంటి బుద్ధి కలవాడు ; మూర్ఖుడు ; మంద మతి గలవాడు).

153. **అకృత సుకృతః** : నిర్భాగ్యః (సుకృతము : పుణ్యము, మంచిపని - చేయనివాడు ; భాగ్య హీనుడు).

154. **అకృతా** : అనాదిః. (ఆది అనగా మొదలు - లేనిది ; కారణములేని కార్యముకానిది ; జన్మలేనిది).

155. **అకృతాత్మా** :

1. అజితేంద్రియః (జయింపబడని ఇంద్రియములు గలవాడు).

2. అవశీకృతాం తః కరణః ; అవశీకృతచిత్త ః. (తన స్వాధీనములో లేని మనస్సు కలవాడు).

3. "అసంస్కృ తాత్మా, తపసా, ఇంద్రియ జయేన, దుశ్చరితా దనుపరతాః; అశాంతదర్పాః" (శ్రీశంకరః). (తపస్సుచేత, ఇంద్రియ జయముచేత శోధింపబడని ఆత్మ గలవాడు. దుష్కర్మలు చేయుట మానలేనివాడు ; దర్పము గలవాడు).

4. అశుద్ధ బుద్ధిః (పరిశుద్ధముకాని బుద్ధి - అంతః కరణము గలవాడు).

5. "ఉత్క్రా మంతం స్థితం వాపి భుంజానం వా గుణాన్వితం I విమూఢాః నాను పశ్యంతి జ్ఞాన చక్షుషః I యతంతో యోగినశ్చైనం పశ్యంత్యాత్మ న్య వస్థితః I యతంతోప్య కృతాత్మానో నైవం పశ్యం త్య చేతనః II" (శ్రీమద్భగవద్గీత - 15 - 10 , 11) (శరీరమును వదలి వెళ్ళి పోవుచున్నపుడైనను, శరీరములో ఉన్నపుడైనను, భోగముల ననుభవించు చున్నపుడైనను త్రిగుణములతో కూడి ఉన్న జీవుని - జీవాత్మను - మూఢులు - బహిర్దృష్టి కలవారు కనుక - ఎఱుగలేకున్నారు. జ్ఞానమే దృష్టిగాగలవారు - అంతర్దృష్టి గలవారు - చూడగలుగు చున్నారు. తమలోనే ఉన్న జీవుని యోగులు ప్రయత్నించి చూడగలుగుచున్నారు. కాని మనశ్శుద్ధి లేనివారు ఎంతయత్నము చేసినను, ఎన్ని శాస్త్రములు నభ్యసించినను చూడలేరు).

6. ఆత్మజ్ఞానము లేనివాడు, ధన్యాత్ముడు కానివాడు, స్థిరమైన మనస్సు లేనివాడు, బ్రహ్మాను సంధానము లేని వాడు, మనస్సును గెలువనివాడు.

156. **అకృతార్థుడు** : అప్రాప్త భోగః (ప్రాప్తించని భోగము గలవాడు, చరితార్థుడు కానివాడు, పనినెఱవేర్పు లేనివాడు).

157. **అకృతాశిషః** : అపూర్ణమనోరథః (మనోరథము పూర్తిగా పొందనివాడు)

158. **అకృత్యము** : చేయకూడనిది ; దుష్కార్యము ; తప్పు పని.

159. **అకృత్రిమం** :

1. సహజోత్పన్నం ; నకేనాపి పురుషేణ నిర్మితం. (సహజముగా పుట్టినది , ఏ పురుషుని

చేతను నిర్మింప బడనిది).

2. కృత్రిమము కానిది.

160. <u>**అకృత్స్నవిదః**</u> :

1. "ఆత్మజ్ఞానహీనాః " (నీలకంఠవ్యాఖ్యా). (ఆత్మజ్ఞానము లేనివాడు ; ఆత్మ తత్వము తెలియనివాడు). అత్మజ్ఞాన శూన్యాః

2. అవాత్మాభి మానినః (ఆత్మ కానివాటియందు అభిమానము కలవారు).

3. కర్మఫలమాత్రదర్శినః

4. మందమతులు.

161. <u>**అకృశః**</u> : మలైః అపిచ్ఛిన్నో - మలములు లేనివాడు.

161A. <u>**అక్షమాల**</u> :

1. అక్షణాం మాలా సూత్రం (అక్షరముల మాల).

2. అకారాది క్ష కారాంతం అక్షః , తత్కృతా , తత్ప్రసిధిభూతావా మాలా. ( ' అక్షః ' అనగా అ కారము మొదలు క్ష కారము ఆఖరుగా గల అక్షరములు వీటితో చేయబడిన మాల ; లేక వాటికి ప్రతినిధిగా ఉన్న మాల).

3. అ కారము మొదలు క్షకారము ఆఖరుగాగల అక్షరములతో మొదలు పెట్టబడు పదములు. అకారాది క్షకారాంత క్రమములోచేర్చిన మాల, మాలగా అమర్చిన అక్షరక్రమము గలది.

162. <u>**అక్షయః**</u> :

1. నాస్తిక్షయో యస్య సః - పరమాత్మా. ( క్షీణించుట లేనివాడు ; నాశము లేనివాడు ; భగవంతుడు).

2. "యః సర్వ భూతేషు నశ్యత్సు నవినశ్యతి " ( శ్రీమద్భగవద్గీత - 8-20) (సమస్త భూతములు నశించినప్పటికీ తాను నశించనివాడు).

3. "అజోపి సన్న వ్యయాత్మా " ( శ్రీమద్భగవద్గీత - 4 - 6). (జన్మ లేనివాడు. అందుచేత క్షీణించని ఆత్మ కలవాడు).

4. "మూఢో యం నాభి జానాతి లోకో మామజ మవ్యయం " ( శ్రీమద్భగవద్గీత - 7 -25) (మూఢులైన లోకులు నేను జన్మలేనివాడనని క్షీణించనివాడనని - అవ్యయుడనని తెలియలేరు)

5. "అహమేవా క్షయః కాలో " ( శ్రీమద్భగవద్గీత - 10 - 33). (అక్షయమైన కాలము నేనే - భగవంతుడు కాలరూపుడు, అతనే కాలము, కాలముకూడ అక్షయమే). (చూడుము :- ' కాలము ') ( శ్రీమద్భగవద్గీత - 1 - 13 - 289).

163. <u>**అక్షయలోకం**</u> : మోక్షము ; వైకుంఠము ; క్షీణింపని లోకము.

164. <u>**అక్షరం**</u> :

1. సత్యం , స్వరూపేణా వికారం. (సత్యమైనది , మూడు కాలములందు ఉండునది ; స్వరూపము చేత వికారము - మార్పు - లేనివాడు. ఎల్లపుడు ఒకే రీతిగా నుండువాడు).

2. నక్షర తీత్యక్షరః - ( క్షీణింపనివాడు ; నాశములేనివాడు ; పరబ్రహ్మ).

3. అకారాది వర్ణం ; ( ' అ ' ఇతి బ్రహ్మ - ' అ ' అనగా పరబ్రహ్మ. ' అ ' అనగా పరబ్రహ్మ. వర్ణములన్నియు అకారము యొక్క మార్పులే - అకారము పరబ్రహ్మము కనుక వర్ణములన్నియు పరబ్రహ్మ రూపములే ;పరబ్రహ్మ శక్తి కలవియే - అందుచేతనే అక్షరములతో కూడియున్న మంత్రములకు దివ్య శక్తి కలిగి యున్నది. దీవనలు, శాపములు ఫలించుటకు ఇదియే కారణము. ( చూడుము : - ' రాముడు ' ).

4. " అక్షరం బ్రహ్మ పరమం " - (నశించనది . మూడుకాలములందు ఉండునదే పరతత్వము, లేక పరబ్రహ్మము).

5. " త్వమక్షరం పరమం వేది తవ్యం " ( శ్రీమద్భగవద్గీత - 11 - 18). (నీవు అక్షరుడవు , నాశములేనివాడవు , క్షీణింపనివాడవు , మూడు కాలములందుండువాడవు , నేవేపరతత్వము, పరబ్రహ్మము ,సృష్టి అంతటిలోనుండు ఒకే ఒక తత్వము. నీవే జ్ఞేయ వస్తువు - తెలుసుకో తగినవాడవు. సృష్టి అంతటిలోను ఉన్నది నీవొక్కడివే కనుక తెలియ తగిన వస్తువు ఒక్క నీవే)

6. ' యేత్వమక్షరమనిర్దేశ్యమవ్యక్తం పర్యు పాసతే I సర్వత్రి గమ చిత్యంచ కూటస్త మచలం ధ్రువం I - - - తేప్రామ్నువంతి మామేవ సర్వభూతహితే రతాః II (" శ్రీమద్భగవద్గీత - 12 - 3,4). పై శ్లోకమునకు వ్యాఖ్యానము : - " యే(అ)క్షరం నిర్విశేషం మాం నిర్గుణం పర్యుపాసతే II మామేనప్రామ్నువంతి - - I అనిర్దేశ్య మశక్యం యద్వ్యపదేష్టుం గిరా(అ)క్షరం I - - - సర్వత్రగం యతోవ్యాపి సర్వకారణమద్వయం I పరిచ్ఛిన్నస్య కార్యస్య జాత్యాదేర్యోగ దర్శనాత్ I అవరిచ్ఛిన్న చిద్ధాతోర్నాస్తి తద్యోగ ఇత్యతః Iఅచింత్యం తన్మనో వృత్తేరవ్యగోచర మక్షరం I మాయా తత్కార్య రూపే యత్కూటే (అ)ధిష్ఠాన భావతః I తిష్టత్యధ్యాసకేనైవ సంబంధేనాదికారి చ I కూటస్తత్వేన సర్వేషాం దోషా ణామధిష్ఠానతయా (అ)చలం I అత ఏవధ్రువం నిత్యం పరిణామ పివర్జితం I శుద్ధమేతాదృశం బ్రహ్మ వేదాంత శ్రవాణాదిభిః I ఉపాస్యార్థం యధా శాస్త్రం పిషయీకృత్య సతతం I తుల్యప్రత్యయనంత త్యా తైల ధారావ దాసనం I యదస్యుపాసనం తేన నిధిధ్యాసన సంజ్ఞినా I సాక్షాత్కుర్వంతి మాం ప్రత్యగభిన్నం చిద్ఘనం సుఖం II " (గీతాభావప్రకాశము -12 - 21 to 31) (పిశేషములు అనగా అవయవములు - అవయవములులేని వాడు నిర్విశేషుడు - అవయములుండునది నశించును - భగవంతుడు నిర్విశేషుడు కనుక అక్షరుడు - సత్వరజస్తమో గుణములు లేనివాడు. అందుచేత అక్షరుడు. అవ్యక్తుడు - కనబడనివాడు అందుచేత ఇటివంటివాడు అని నిర్దేశించుటకు శక్యము కానివాడు. - అన్నింటిలోను ఉండువాడు కనుక - అన్నింటిలోను వ్యాపించి యుండువాడు కనుక వ్యాపి - పిచక్షణ లేకుండా అన్నింటియందు పూర్తిగా వ్యాపించి యుండువాడు, అచలము, ధ్రువము, నిత్యము శుద్ధము. ఇటువంటి నిర్విశేష, నిరాకార, నిర్గుణ పరబ్రహ్మను వేదాంత శ్రవణమువలన ఉపాసన కొరకు శాస్త్రములో చెప్పిన ప్రకారము నిధిధ్యాసనమూలముగా నన్ను సాక్షాత్కరించు కొనుచున్నారు).

7. "ద్వాదిమౌ పురుషౌ లోకేక్షరాక్షర ఏవచ I క్షరః సర్వాణి భూతాని కూటస్థో(అ)క్షర ఉచ్యతే I ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదా హృతః I యే లోకత్రయ మా పిశ్యభిభర్త్య వ్యయ ఈశ్వరః I యస్మాత్ క్షరమతీతోహం మక్షరాదపి చోత్తమం I అతో (అ)స్మిన్ లోకే వేదేచప్రథితః పురుషోత్తమః II " ( శ్రీమద్భగవద్గీత -15 - 17,18 ). (ఈ లోకమందు క్షరుడు, అక్షరుడు అని పురుషులు ఇద్దరు ఉన్నారు. నశించు స్వభావముగల సమస్త భూతములు క్షరము - కూటిస్థుడు - అనగా కూటమి వలె చెక్కు చెదరక ఎల్లపుడు ఒకే రూపముగా, శక్తిగలిగియుండువాడు అక్షరుడు - ఇచ్చట అక్షరుడు అనగా జీవుడు - పరబ్రహ్మ అంశయే కనుక నాశము లేనివాడు అని అర్ధము - కొందఱు భగవంతునివలె అతని మాయా శక్తి అయిన ప్రకృతి కూడా త్రికాలములందు ఉండునది కనుక ప్రకృతి అక్షరుడు అని చెప్పుదురు. ఈ అక్షరుడు కన్న, ప్రకృతికన్న ఉత్తముడు, మూడులోకములను ఆదేశించి భరించువాడు అయినవాడు పరమాత్మ - పరబ్రహ్మ అని చెప్పబడుచున్నాడు. క్షరమైన లోకముకంటె, అక్షరమైన ప్రకృతి కంటె ఉత్తముడగుటవలన పరమాత్మ పురుషోత్తముడు, లేక ఉత్తమ పురుషుడు అని చెప్పబడుచున్నాడు).

8. "పరస్తస్మాత్తు భావో(అ)న్యో(అ)వ్యక్తో(అ)వ్యక్తా త్సనాతనః I యః స సర్వేషు భూతేషు నశ్యత్సు నపి నశ్యతి I అవ్యక్తో (అ)క్షర ఇత్యుక్త స్త మాహుః పరమాం గతిం I యంప్రాప్య న నివర్తంతే తద్ధాయ పరమం మమ II" ( శ్రీమద్భగవద్గీత - 8 - 20,21 ) పైశ్లోకమునకు వ్యాఖ్యానము : - "తస్మాచ్చరాచర స్థూల జగద్ధేతోర్విధేః పరః I వ్యతిరిక్తో (అ)ధవా శ్రేష్టో

హేతుభూతో పిధేరపి । నతస్య ప్రతిమాస్తీతి శ్రుత్యాత్యంత పిలక్షణః । అవ్యక్త ఇంద్రియాతీతో రూపస్పర్శాది వర్జితః । అధ్యస్తేషు చ సర్వేషు కార్యేష్వనుగతో (అ)క్షరః । నిత్యో యొదృశో భావో నశ్యత్స్వఖిలే షుచ । భూతేషు జాయ మానేషు ననశ్యతి నజాయతే । ప్రష్టుర్హి రణ్య గర్భస్యకార్య సాత్రాభి మానినః । తదుత్పత్తి పినాశాభ్యాం యుక్తేస్తో నాశ జన్మని । అధిష్ఠానస్య సత్యస్యా వ్యక్తస్యా కృత్రిమస్యచ । పరమేశ్వరస్య పిష్ణోర్నాస్తి జన్మాది పిక్రియా ॥" "యోభావ ఇహ చా వ్యక్త ఇత్యక్షర ఈరితాం । తముత్పత్తి పినాశభ్యం శూన్య మానంద మవ్యయం । పురుషాం స్య పిశ్రాంతిం తం ప్రాహుః పరమాం గతిం । శ్రుతయః స్మృతయ శ్చైవ పురుషాన్న పరంత్వితి । యం భావం ప్రాప్య భూయో నో నివర్తంతే (అ)త్రజన్మనే । తత్స్వరూపం పరం పిష్ణోర్మమ సర్వోత్తమోత్తమం । అతోహమేవ వేదాంత గమ్యోస్మి పరమా గతిః ॥ " (గీతాభావ ప్రకాశము 8 - 120 to 128 ). " పురుషః సపరః పార్థ భక్త్యాలభ్యస్త్వ నన్యయా । యస్యాంతస్థాని భూతాని యేన సర్వ మిదంతతం ॥ "(శ్రీమద్భవద్గీత - 8 - 22). " సర్వోత్కృష్టః సపురుషః పరమాత్మాహమేవ చ । ప్రేమలక్షణయాభక్త్యా జ్ఞాన లక్షణయైవవా । లభోస్మి నాన్యధా కర్మ కోటిభిః సంచి తైరపి । ---- యస్యాధిష్ఠాన భూతస్యాంతర్వర్తీన్య ఖిలాన్యపి । భూతాని కల్పితాన్యేవ యేన పిశ్వమిదం తతం । అకాశేనేవ కుంభాది నోహ మేవ మహేశ్వరః " ( గీతాభావ ప్రకాశము - 8 - 129 - 132). (స్థూల జగత్తుకు కారణమైన ప్రకృతిలేక చతుర్ముఖ బ్రహ్మయే అవ్యక్తము. ఈ అవ్యక్తమునుండి భూతము లన్నియు పుట్టుచూ, అందులోనే లీనమై పోవుచున్నవి. (చూడుము - శ్రీమద్భగవద్గీత 8 - 18 - 19). ఈ అవ్యక్తము నుండి ఉత్కృష్టమైనది, ఇతరమైనది అగు అవ్యక్తము - కనబడనిది, సనాతనమైనదిన్నీ - అని పేరు గలది, అందుచేత సనాతనమైనది పరబ్రహ్మము - ఇది మొదట చెప్పబడిన అవ్యక్తమునకు కారణమైనది రూపము, స్పర్శ మొదలగునవి లేనిది, అందుచేత ఇంద్రియములకు అతీతమైనది, మూడుకాలములందు ఉండునదియు, సమస్త భూతములు పుట్టుచూ, చచ్చుచున్నను, తాను పుట్టక చావక యుండునది, ఇది అధిష్ఠానము, సత్యము - నిత్యము - అవ్యక్తము, అకృత్రిమము అయినందున జన్మ మొదలగు మార్పులులేనిది). (అవ్యక్తము అని చెప్పబడు ఇదియే అక్షరము - దీని జనన మరణములు లేవు, ఇది ఆనందము, అవ్యయము, పురుషార్థములలో ఆఖరుది పరమపురుషార్థము, పరమగతి, " పురుషాన్నపరం కించిత్ "- ( ఈ పురుషుని కంటె - పరమపురుషుని కంటె పరమమైనది - ఉత్కృష్టమైనది - ఏదియు లేదు) అని శ్రుతులు చెప్పుచున్నవి - అట్టి స్థితిని పొంది మరల ఈ లోకములో జన్మ ఎత్తుటకు తిరిగిరారు - అది పరతత్వము పిష్ణువు నైన నాయొక్క స్వరూపము. అది ఉత్తమమైన వాటి అన్నింటికన్నను ఉత్తమమైనది. ఉపనిషత్తులలో పొంద తగిన ఉత్కృష్టమైన గతి - ' పరంధామము ' అని చెప్పబడినది నేనే. (ఉత్తమోత్తముడు అని పైన చెప్పబడిన ఆ పురుషుడు - పరమపురుషుడు, ఉత్తమపురుషుడు అనన్య భక్తి చేతనే లభ్యమగును - అతనిలోనే ఈ భూతములన్నియు ఉన్నవి. ఈ ప్రపంచమంతటిలోన అతనే వ్యాపించియున్నాడు -- ఘటాకాశమువలె - అనన్య భక్తి యనగా ప్రేమీ భక్తి - ప్రేమ లక్షణముగల భక్తి, లేక, జ్ఞానలక్షణము ములు గల భక్తి. కోట్ల కొలది కర్మలు చేసినను ఈ పురుషుడు పొందబడడు). పైన చెప్పినప్రకారము ఆ లక్షణములు గలవాడు అక్షరుడు).

9. "యదక్షరం వేదనిదో వదంతి, పిశంతి యద్యతయో పీతరాగాః । యదిచ్ఛంతో బ్రహ్మ చర్యం చరంతి తత్తే పదం సంగ్రహేణ ప్రవక్ష్యే ॥ " ( శ్రీమద్భగవద్గీత - 8-11). (వేదమును తెలిసినవారు ఏది అక్షరము - నశింపనిది, నాశము లేనిది, మూడు కాలములందు ఉండునది - అనిచెప్పుచున్నారో, దేనియందును అనురాగము - ఆసక్తి - లేనివారు యోగులు. దేనిని ప్రవేశించుచున్నారో, దేనిని కోరుచు బ్రహ్మచర్యవ్రతము సలుపుచున్నారో ఆ పదమును - స్థానమును, బ్రహ్మ పదమును, పరతత్వమును, నేను నీకు సంగ్రహముగా చెప్పుచున్నాను).

165. <u>అఖండము</u> :



www.akshamala.org

1. పూర్ణత్వాత్ అఖండః . పూర్ణము అగుటవలన - పూర్తిగా ప్రపంచములో సిండియుండుటవలన అఖండము ఇ

2. అపరిచ్ఛిన్నం (భేదించుటకు పీలు కానిది ; పరిమితి ఇడరానిది).

3. సర్వ వ్యాపకమైనది ; పిభాగములులేనిది ; ముక్కలు కానిది, సంపూర్ణమైనది. (శస్త్రములు మొదలయిన వాటిలో కూడ వ్యాపించియున్నది)

4. "అచ్ఛేద్యోయమదావ్యోయం " ( శ్రీమద్భగవద్గీత - 2 - 24). (ఆత్మ చేదింప శక్యముకానిది, ఖండింపశక్యము కానిది).

5. " నైనం ఛిందంతి శస్త్రాణి " ( శ్రీమద్భగవద్గీత - 2 - 23) (ఆత్మను శస్త్రములు చేధింపలేవు, ఖండింపలేవు - అందుచేత అఖండము)

6. " శస్త్రాణ్యంగ పిభాగేన ద్విధాకర్తుం చిదాత్మకం I నశక్నువంతి- - - II "(గీతాభావప్రకాశము - 2- 291, 292). (శస్త్రములు - ఆయుధములు ఆత్మని రెండుగా చేయుటకు శక్తి లేనివి ; ఆత్మ నిత్యమైనది, అచ్ఛేద్యము, అక్షరము, అవ్యయము - అందుచేత ఆత్మ అఖండము ఇ

7. " సత్తాస్ఫూర్తి ప్రదాతాస్తి శస్త్రాదీనా మయం యతః I ప్రేరరో (అ)ంతర్యామితయా కథిమేన మిమాన్యపి I శస్త్రా దీని ప్రకుర్యుస్తం స్వ వ్యాపరైకగోచరం II" (గీతాభావప్రకాశము - 2 - 300, 301).31 (ఈ ఆత్మ శస్త్రములు మొదలగువాటిలో అంతర్యామిగా ఉండి, వాటికి సత్తాస్ఫూర్తినిచ్చి వాటిని వాటి పనులలో - ఖండించుట మొదలగు పనులలో - ప్రేరేపించునది. వాటిలో ఆత్మ లేనియెడల అవి దేనినైనను ఖండింప శక్తి లేనివే యగును). (చూడుము - ' అక్లేద్యః - 3 ')

8. ఆత్మయేకాదు, మవాభక్తులందు పరమాత్మ ఆవేశించియుండుటచేత అట్టి మానవులు కూడ ప్రకృతికి సంబంధించిన ఏ ఆయుధములచేత నైనను ఖండింపబడరు - దీనికి ఉదావారణ ప్రహ్లాదుడు : -" ఇట్లు సర్వాత్మకత్వంబై ఇట్టిదట్టిదని నిర్దేశింపరాని పరబ్రహ్మంబు దానయై యమ్మహావిష్ణుని యందు జిత్తంబు జేర్చి తన్మయుండయి పరమానందంబునం బొందియున్న బ్రహ్లాదుని యందు రాక్షసేంద్రుడు దన కింకరులచేతం జేయించుచున్న మారణకర్మంబులు, పాపకర్ముని యందు బ్రయుక్తంబులయిన సత్కారంబులుం బోలె నిష్ఫలంబులగుటం జూచి - - - ( శ్రీమదాంధ్ర మవాభాగవతము - 7 - 5 -195)